చెత్తపైనా పన్ను!



నగర వాసులపై వైసీపీ ప్రభుత్వం బాదుడు

- 2021 నవంబరు నుంచి యూజర్ చార్జీ పేరుతో వసూలు
- విపక్షాలు వ్యతిరేకించినా జీవీఎంసీలో సంఖ్యా బలం ఉండడంతో ఏకపక్షంగా తీర్మానం చేసిన వైసీపీ
- ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- పన్ను చెల్లింపునకు ససేమిరా
- ఇళ్లకు వెళ్లిన వార్డు సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం
- సంక్షేమ పథకాలు ఆపేస్తామంటూ బెదిరింపులు
- ఇప్పటివరకూ దాదాపు రూ.45 కోట్లు వసూలు
- ఎన్నికలు సమీపించడంతో రెండు, మూడు నెలలుగా ఒత్తిడి తగ్గించిన సిబ్బంది
- ఎన్నికల ముగిసిన తరువాత బకాయిలతో సహా ముక్కుపిండి వసూలు చేసే యోచన



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఆదాయం పెంచుకోవడమే పరమావధి అన్నట్టు వ్యవహరించిన వైసీపీ ప్రభుత్వం చివరకు నగర పరిధిలో ప్రజల నుంచి చెత్త పన్ను (ఇంటింటికీ సిబ్బంది వెళ్లి చెత్త సేకరించినందుకు యూజర్ చార్జీ) కూడా వసూలు చేయాలని నిర్ణయించింది. అప్పటికే ఆస్తి పన్ను పెంపుతో సతమతమవుతున్న ప్రజలకు యూజర్ చార్జీల విధించడంతో పుండుపై కారం పూసినట్టయింది. దీంతో యూజర్ చార్జీలు వసూలు కోసం వెళ్లిన సచివాలయ సిబ్బందిపై జనం తిరగబడ్డారు. అయినప్పటికీ ఎలాగైనా యూజర్ చార్జీలను ప్రజల నుంచి రాబట్టాలనే పట్టుదలతో వైసీపీ ప్రభుత్వం వార్డు సచివాలయ సిబ్బందికి టార్గెట్‌లు విధించింది. వాటిని అందుకోలేని వారికి చార్జిమెమోలు ఇచ్చింది. ఎన్నికలు సమీపించే సరికి చెత్త పన్నుపై కాస్త వెనుకడుగు వేసినా, ఆ తర్వాత బకాయిలతో సహా ప్రజల నుంచి రాబట్టాలనే పట్టుదలతో ఉన్నట్టు అధికారుల మాటల ద్వారా అర్థమైంది.

జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం లెక్కల ప్రకారం నగర పరిధిలో 5,87,910 రెసిడెన్షియల్ అసెస్‌మెంట్లు, 25,722 కమర్షియల్ అసెస్‌మెంట్లు ఉన్నాయి. ఘన వ్యర్థాల నిర్వహణ చట్టం-2016 ప్రకారం చెత్త సేకరణ, తరలింపు శాస్త్రీయంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను ఆదేశించింది. దీనికోసం అయ్యే ఖర్చును యూజర్ చార్జీల రూపంలో ప్రజల నుంచి వసూలు చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఇదే అదనుగా రాష్ట్రంలో యూజర్ చార్జీలు వసూలు ప్రారంభించాలని వైసీపీ ప్రభుత్వం అన్ని కార్పొరేషన్లు, మునిసిపాలిటీలను ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవీఎంసీ అధికారులు యూజర్ చార్జీల కింద నివాస

... మిగతా 6వ పేజీలో

యూజర్ చార్జీలు చెల్లించాల్సిన అసెస్‌మెంట్లు

కేటగిరీ	అసెస్‌మెంట్లు	నెలవారీ డిమాండ్
రెసిడెన్షియల్	5,87,910	రూ.7.05 కోట్లు
కమర్షియల్	25,722	రూ.69.83 లక్షలు
మొత్తం	6,13,632	రూ.7.74 కోట్లు

2021 నవంబరు నుంచి ఇప్పటివరకూ వసూలుచేసింది దాదాపు రూ.45 కోట్లు

నెలకు నివాస భవనాలకు	రూ.120
మురికివాడల్లోని నివాసాలైతే	రూ.60
ఫైవ్ స్టార్, సెవెన్ స్టార్ హోటళ్లు	రూ.15,000
త్రీ స్టార్ లాడ్జిలు	రూ.10,000
క్లినిక్‌లు, ల్యాబ్‌లు, ఆస్పత్రులైతే	రూ.10,000
ఫంక్షన్‌హాళ్లు (చిన్నవి)	రూ.7,500
ఫంక్షన్‌హాళ్లు (పెద్దవి)	రూ.15 వేలు
బార్ అండ్ రెస్టారెంట్లు	రూ.3,000
రెస్టారెంట్లు, హోటళ్లు	రూ.1,500
ఫాస్ట్‌ఫుడ్, తోపుడుబండ్ల వ్యాపారులు, జ్యూస్ షాపులు	రూ.300
బేకరీలు, స్వీట్‌షాపులు	రూ.350
చికెన్ దుకాణాలు	రూ.700
కూరగాయల వ్యాపారులు, పండ్ల వ్యాపారులు	రూ.200

మధ్యతరగతిపై అదనపు భారం



- మామిడి దుర్గారావు, మధురవాడ

ఇప్పటికే ప్రత్యక్ష, పరోక్ష పన్నులతో సతమతమవుతున్న సామాన్య, మధ్య తరగతికి చెత్త పన్ను మరో అదనపు భారం. గతంలో లేనటువంటి ఈ పన్ను కేవలం ప్రభుత్వం ఆదాయం పెంచుకోడానికే ఉపయోగపడుతుంది. పారిశుధ్య నిర్వహణ అనేది ప్రభుత్వ కనీస బాధ్యత. దానికి కూడా కొత్తగా పన్నులు వేయడం అన్యాయం. సామాన్య, మధ్యతరగతి ప్రజలు ప్రస్తుతం అనివార్య కారణాల వల్ల అపార్టుమెంట్లలో అద్దెకు ఉంటున్నారు. ప్రతి ఫ్లాటు నుంచి నెలకు కనీసం రూ.120 చెత్త పన్ను వసూలు చేస్తున్నారు.





పంత్ X శ్రేయాస్

నేడు ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య మ్యాచ్

- వరుస విజయాల ఊపుమీదున్న కోల్‌కతా
- సీఎస్‌కేపై సాధించిన విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో ఆత్మవిశ్వాసం
- ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 2: నగరంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో బుధవారం జరిగే ఐపీఎల్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ సీజన్‌లో రెండు మ్యాచ్‌లకు ఏసీఏ-వీడీసీఏ స్టేడియాన్ని హోమ్ గ్రౌండ్‌గా చేసుకున్న ఢిల్లీ క్యాపిటల్స్..ఆదివారం ఇక్కడ బలమైన చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. ఢిల్లీ క్యాపిటల్స్ జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో, ముల్లాన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్ చేతిలో ఓటమి పాలైనా, హోమ్ గ్రౌండ్‌లో సీఎస్‌కేపై విజయం సాధించడంతో ఉత్సాహంగా బరిలోకి దిగుతోంది. జట్టులో టాప్ ఆర్డర్ డేవిడ్ వార్నర్, పృథ్వీషా, కెప్టెన్ రిషబ్ పంత్, మిచెల్ మార్ష్ ఫామ్‌లో ఉన్నారు. ఇప్పటికే వరుసగా రెండు విజయాలతో జోరు మీద ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్‌పై కూడా విజయం సాధించాలని ఢిల్లీ క్యాపిటల్స్ భావిస్తోంది.

మరోవైపు బలమైన రాయల్ చాలెంజర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లపై వరుస విజయాలు సాధించి మంచి ఊపు మీదున్న కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) బుధవారం జరిగే ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరాలనే లక్ష్యంతో ఉంది. కేకేఆర్ జట్టులో ఆల్‌రౌండర్ ఆండ్రి రసూల్ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. అలాగే ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తోపాటు సునీల్ నరైన్, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, వెంకటేష్ అయ్యర్, రణదీప్‌సింగ్, రింకు సింగ్‌తో బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. కాగా ఈ సీజన్‌లో అత్యధిక పారితోషకం (రూ.24.75 కోట్లు) అందుకుంటున్న ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ అదనపు బలం. అయితే ఇప్పటివరకూ రెండు మ్యాచ్‌లలో మిచెల్ స్టార్క్

... మిగతా 6వ పేజీలో

నేటి నుంచి పింఛన్ల పంపిణీ

- వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే...
- మిగిలిన వారికి సచివాలయాల్లో...
- ఆధార్ చూపిస్తే చాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ నెల పింఛన్ల పంపిణీని ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసి, ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీపైకి నెట్టాలని అధికార పార్టీ వైసీపీ చేసిన కుట్ర బెడిసి కొట్టింది. ప్రతి ప్రాంతంలో వందలాది మంది సచివాలయ, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నప్పుడు సకాలంలో వారితో ఎందుకు పంపిణీ చేయలేరనే ప్రశ్నలు వెల్లువెత్తడంతో రాష్ట్ర అధికార యంత్రాంగం ఉలిక్కి పడింది. విమర్శలు ఎదుర్కొనలేక బుధవారం నుంచే పింఛన్లు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం ఏప్రిల్ 1వ తేదీ నుంచే కాబట్టి బ్యాంకులకు వెళ్లి నిధులు తీసుకురావడానికి కొంత సమయం పడుతుందని, బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి పింఛన్ల పంపిణీని ప్రారంభించాలని నిర్ణయించారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇంటి నుంచి కదల్లేని స్థితిలో ఉన్నవారికి సచివాలయ సిబ్బంది ఇళ్లకు వచ్చే ఆ మొత్తాలు అందజేస్తారు. మిగిలిన వారంతా సంబంధిత సచివాలయానికి ఆధార్ కార్డుతో వెళితే పింఛను ఇస్తారు. బుధవారం ఒక్కరోజు మధ్యాహ్నం 3 గంటల తరువాత వెళ్లాలని జిల్లా అధికారులు సూచించారు. ఆ తరువాత ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సచివాలయాలు పనిచేస్తాయని ఏ సమయంలోనైనా వెళ్లి తీసుకోవచ్చునని సూచించారు. వచ్చే వారికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులు సిబ్బందికి ఆదేశించారు.

జిల్లాలో మొత్తం 1,65,421 మంది పింఛన్‌దారులు ఉన్నారు. వారికి రూ.49,94,69,500 పంపిణీ చేయాల్సి ఉంది. వీరిలో జీవీఎంసీ పరిధిలో ఉన్న పింఛన్‌దారులు 1,37,958 మంది. గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు 27,463 మంది. వీరికి మూడు నుంచి నాలుగు రోజుల్లో పింఛన్ల పంపిణీ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు.



ముసుగు తొలగింది

ఎన్నికల్లో వైసీపీ తరపున పనిచేసేందుకు సిద్ధమైన పలువురు వలంటీర్లు

- మూకుమ్మడిగా రాజీనామాలు
- అధికారుల కంటే ముందు అధికార పార్టీ నేతల ముందు రాజీనామా లేఖల ప్రదర్శన
- జగన్ రుణం తీర్చుకుంటామని నినాదాలు
- నెలకు రూ.15 వేలు ఇస్తామంటూ నేతల ఆఫర్
- అధికారంలోకి వస్తే మళ్లీ తీసుకుంటామని హామీ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఎన్నికలు సమీపించేసరికి గ్రామ, వార్డు వలంటీర్లు రాజకీయ ముసుగు తొలగించి, అసలు స్వరూపం బయటపెడుతున్నారు. పింఛన్ల పంపిణీకి దూరంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం చెప్పడంతో స్థానిక రాజకీయ నేతల ఒత్తిళ్లలో మూకుమ్మడిగా ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నారు. సోమ, మంగళవారాల్లో పెందుర్తి మండలంలో 30 మంది, పరవాడ మండలం తానాంలో 23 మంది రాజీనామా చేశారు. అలాగే అనకాపల్లి జిల్లా కశింకోట పంచాయతీలో అయితే ఏకంగా 89 మంది వలంటీర్లు రాజీనామాలు సమర్పించారు. అదే మండలం బయ్యవరంలో మరో 14 మంది రాజీనామా చేశారు. వీటి వెనుక వైసీపీ నేతల ప్రోద్బలం ఉందనేది సుస్పష్టం. తానాంలో రాజీనామా చేసిన వలంటీర్లు అక్కడి జెడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌ను కలిశారు. తమ రాజీనామా పత్రాలను ప్రదర్శిస్తూ 'జై జగన్...జైజై అదీప్ రాజు...' అంటూ నినాదాలు చేశారు. జగన్ రుణం తీర్చుకుంటామని ప్రతిజ్ఞ కూడా చేయించారు.

ఇన్నాళ్లూ వలంటీర్లు స్వచ్ఛంద సేవకులని వైసీపీ పెద్దలు చెప్పుకొచ్చారు. కేవలం రూ.5 వేల గౌరవ వేతనానికే పనిచేస్తున్నారని వారిని ప్రశంసించారు. కానీ పార్టీ కోసం పనిచేసేలా వారికి శిక్షణ ఇచ్చారు. వారి ద్వారానే గ్రామాలు, వార్డుల్లో ... మిగతా 6వ పేజీలో



ఎమ్మెల్యే, జడ్పీటీసీల సమక్షంలో సోమవారం రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

- పెందుర్తి మండలంలో 30 మంది...
- పరవాడ మండలంలో 23 మంది
- కశింకోట మండలంలో 104 మంది

పెందుర్తి, ఏప్రిల్ 2: విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలంలో వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాల పరంపర కొనసాగుతోంది. దీనివెనుక వైసీపీ బలమైన వ్యూహం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంగళవారం మరో 16 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్టు ఎంపీడీవో కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇందులో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ స్వగ్రామమైన రాంపురంలో 14 మంది, గొరపల్లికి చెందిన ఇద్దరు వలంటీర్లు ఉన్నారు. సోమవారం గొరపల్లిలో 13 మంది, గత నెల 30వ తేదీన రాజయ్యపేటలో ఒకరు రాజీనామా చేశారు. దీంతో మండలంలో రాజీనామా చేసిన వలంటీర్ల సంఖ్య సుమారు 30 మందికి చేరినట్టు ... మిగతా 6వ పేజీలో

కాంగ్రెస్ పార్టీ తొలి జాబితా విడుదల

- ఉమ్మడి విశాఖ జిల్లాలో ఆరు స్థానాలకు అభ్యర్థులు ప్రకటన

విశాఖపట్నం, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయబోయే అభ్యర్థుల తొలి జాబితాను అధిష్ఠానం మంగళవారం మధ్యాహ్నం విడుదల చేసింది. ఈ జాబితాలో ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఆరు స్థానాలు ఉన్నాయి. విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి గుత్తుల శ్రీనివాసరావు, పెందుర్తి నియోజకవర్గం నుంచి పిరిడి భగత్, పాయకరావుపేట (ఎస్సీ) నియోజకవర్గం నుంచి బోని తాతారావు, అనకాపల్లి నియోజకవర్గం నుంచి ఇళ్ల రామ గంగాధరరావు, మాడుగుల నియోజకవర్గం నుంచి బీబీఎస్ శ్రీనివాసరావు, పాడేరు నియోజకవర్గం నుంచి సతిక బుల్లిబాబు పోటీ చేయనున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని మిగిలిన తొమ్మిది అసెంబ్లీ, మూడు పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ఈ నెల ఎనిమిదో తేదీన ఖరారు చేయనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఆరుగురు మత్స్యకారులు గల్లంతు

- గాలిస్తున్న కోస్టుగార్డు, నేవీ - మెయిన్ 3లో



సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వంతెన మూసివేత

- వార్త I పేజీలో



ఏయూలో ఇంజనీరింగ్ హాస్టల్ విద్యార్థినుల ఆందోళన

భోజనంలో పురుగులు

- ఏయూ ఇంజనీరింగ్ హాస్టల్ విద్యార్థినుల ఆందోళన
- హాస్టల్ చార్జీలు నిర్ణీత మొత్తంకంటే అదనంగా వసూలు చేస్తున్నారంటూ ఆగ్రహం

విశాఖపట్నం, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): భోజనంలో పురుగులు ఉంటున్నాయని, హాస్టల్ చార్జీలు నిర్ణీత మొత్తం కంటే అదనంగా వసూలు చేస్తున్నా రంటూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ విద్యార్థినులు మంగళవారం సాయంత్రం ఆందోళనకు దిగారు. వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌ను కలిసి తమ ఇబ్బందులను చెప్పుకునేందుకు వచ్చిన విద్యార్థినులను సెక్యూరిటీ సిబ్బంది లోపలకు అనుమతించకపోవడంతో పక్కనే ఉన్న గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. వీసీ బయటకు రావాలంటూ నినాదాలు చేశారు. ఏటా హాస్టల్‌కు రూ.4,250 వసూలు చేస్తున్నారని, అది కాకుండా ప్రతినెలా కనీసం వేయి వరకు అదనపు చార్జీల పేరుతో వసూలు చేస్తున్నారని విద్యార్థినులు వాపోయారు. విద్యుత్ చార్జీలను తమతోనే కట్టిస్తున్నారని, హాస్టల్‌లో ఒక్కో రూమ్‌లో నలుగురు విద్యార్థులు ఉంటే ఒక్కొక్కరి నుంచి రూ.300 చొప్పున కరెంట్ బిల్లు కింద వసూలు చేస్తున్నారని విద్యార్థినులు వాపోయారు. భోజనంలో పురుగులు వస్తున్నాయని, దీనిపై అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. నీటి కొళాయిలు (ట్యాప్‌లు) 12 ఉంటే

... మిగతా 6వ పేజీలో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (బుధ)	6.14
సహరి (గురు)	4.33

5 నుంచి రైల్వే అంతర్ శాఖల క్రీడా పోటీలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 2: తూర్పుకోస్తా రైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో ఈనెల ఐదు నుంచి జరగనున్న డివిజనల్ అంతర్ శాఖ క్రీడా పోటీల (క్రీడా మేళా) ప్రచార పోస్టర్‌ను డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. వాల్తేరు రైల్వే క్రీడా సముదాయంలో మే తొమ్మిది వరకు జరిగే ఈ మేళాలో అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్, బాడీ బిల్డింగ్, క్యారమ్, క్రికెట్, చెస్, ఫుట్‌బాల్, కబడ్డీ, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహు, స్పోర్ట్సు ఆఫీసర్ ప్రవీణ్ భాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వర్ణ పుష్పాలంకరణలో కనకమహాలక్ష్మి



అలంకరణలో అమ్మవారు

పూర్ణామార్కెట్, ఏప్రిల్ 2: వన్‌టౌన్ బురుజుపేటలోని కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు మంగళవారం స్వర్ణ పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7గంటలనుంచి 8 వరకు అష్టదళ పద్మారాధనను అర్చకులు ఉభయదాతలతో నిర్వహించారు. అనంతరం 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. ప్రతీ మంగళవారం నిర్వహించే అష్టదళ పద్మారాధన సేవల్లో పాల్గొనదలచిన దంపతులు రూ.1116 టిక్కెట్ రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఈవో శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్టు

సీతంపేట, ఏప్రిల్ 2: మద్యంతో సీతమ్మధార ప్రాంతంలో నివాసముంటున్న ఒక మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ద్వారకా పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పి.లక్ష్మి అనే ఆమె వద్ద కవర్‌లో 14 మద్యం బాటిళ్ల వి క్రయించడానికి సిద్ధం చేసింది. సమాచారం రావడంతో దాడి చేసి ఆమెను అరెస్టు చేశారు. ద్వారకా స్టేషన్ సీఐ ఎస్.రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు.

క్రీడా శిక్షణ శిబిరాలతో మేలు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 2: యువత శారీరక, మానసికపరంగా ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడా శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మంజుల అన్నారు. కళాశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన వివిధ క్రీడల వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత ఎక్కువ సమయంలో ఫోన్‌లతో గడుపుతూ ఊహ ప్రపంచానికి అలవాటు పడి నిజ జీవితంలో సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాన్ని కోల్పోతున్నారని అభిప్రాయపడ్డారు. ఇలాంటి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

'జర్నలిస్టుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి'

మహారాణిపేట, ఏప్రిల్ 2: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి భరోసా కల్పించాలని జర్నలిస్టు సంఘాల నేతలు కోరారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఎమ్ శ్రీ భరత్, గండిబాబ్జీలకు వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై వారితో చర్చించారు. ఇళ్ల స్థలాల సమస్య పెండింగ్‌లో ఉందని, జీవో విడుదల చేసినా ప్రక్రియను పూర్తి చేయలేదని తెలిపారు. ఇతర రాష్ట్రాలలో మాదిరిగా జర్నలిస్టులకు రూ. 10వేల పెన్షన్ అందించాలని కోరారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఉచితంగా అందజేయాలని కోరారు. నాయకులు పీ సత్యనారాయణ, కే చంద్రమోహన్, కమల్ కుమార్, ఆర్ అబ్బాస్, ఎం శ్రీహరి, నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యతో నిత్యం నరకయాతన

- తాటిచెట్లపాలెం 28 బస్టాప్ జంక్షన్ వద్ద దుస్థితి
- గంటల తరబడి ట్రాఫిక్ జామ్
- పరిష్కారం చూపని యంత్రాంగం



జంక్షన్ వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన వాహనాలు

కంచరపాలెం, ఏప్రిల్ 2: తాటిచెట్లపాలెం 28బస్టాప్ జంక్షన్ దగ్గర నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుండడటంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాటిచెట్లపాలెం జాతీయ రహదారి సిగ్నల్ పాయింట్‌కు అతి సమీపంలో ఉన్న ఈ జంక్షన్ వద్ద నిత్యం వాహనాలు రద్దీ అధికంగా ఉంటుంది. ఇక్కడినుంచి న్యూకోలనీ మీదుగా నగరంలో వెళ్లేవారు, 80 ఫీట్ రోడ్డు నుంచి కంచరపాలెం వైపు పాటు జాతీయ రహదారి సిగ్నల్ పాయింట్ నుంచి వచ్చేవాహనాలు ఇక్కడ ట్రాఫిక్‌లో చిక్కుకుని అంతరాయం కలుగుతుంది. ఇక్కడ జంక్షన్ వద్ద ట్రాఫిక్ పరిస్థితి సమస్యను చక్కదిద్దడానికి పోలీసులు చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. రోజూ ఇక్కడి ట్రాఫిక్‌లో న్యూకాలనీ రైల్వే స్టేడియం వరకు వాహనాలు నిలిచిపోతుండడంతో చోదకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఈ జంక్షన్ దగ్గర సిగ్నల్ వ్యవస్థ ఉన్నప్పటికీ సమస్య జఠిలంగానే ఉంటోంది. సాయంత్రం వేళలో వెళ్లాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు.

గీతం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



శిబిరంలో బీపీ చూపించుకుంటున్న బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు

మాధవధార, ఏప్రిల్ 2 ; గ్రేటర్ 50వవార్డు తెన్నేటినగర్‌లో మంగళవారం ఉచిత వైద్య సేవల శిబిరం నిర్వహించారు. గీతం డెంటల్ వైద్యులు, జింసర్ ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలుత ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు ముఖ్య అతిథిగా వచ్చి ఈశిబిరాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. తెన్నేటినగర్, మాధవధార, మురళీనగర్ ప్రాంతాల నుంచి ప్రజలు శిబిరంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు సనపల.వరప్రసాద్ తెలిపారు. జనసేన నాయకులు బి.రఘు, బిజెపి నాయకులు కార్యక్రమంలో ఉన్నారు.

'జగన్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలి'



36వ వార్డులో వంశీకృష్ణ ప్రచారం

జగదాంబ కూడలి, ఏప్రిల్ 2: అబద్ధాలతో పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని దక్షిణ నియోజవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి వంశీ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల పర్యటనలో భాగంగా 36వ వార్డు నీలమ్మగుడి నుంచి నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి ప్ర చారం చేపట్టారు. ఎస్సీలను దగా చేసిన వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పలుచోట్ల ప్రజలను కోరారు. టీడీపీ సీనియర్ వార్డు మహిళా నాయకురాలు కేదారిలక్ష్మి, జనసేన వార్డు ఇన్‌చార్జి ప్రసాద్ రెడ్డి, టీడీపీ వార్డు అధ్యక్షుడు గణపతిరావు, బుచ్చారాము రెడ్డి, చిన్న రహమాన్, ముస్లిం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

జ్ఞానాపురం: వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మే స్థితిలో లేదని దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణ అన్నారు. మంగళవారం జ్ఞానాపురం ప్రాం తంలో స్థానిక టీడీపీ, బీజేపీ నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. వార్డు టీడీపీ అధ్యక్షుడు ఐతిమదుబాబు, జనసేన నాయకులు అంతోని శేఖర్, చినకుమార్, ఐతి రవి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల వద్దే పింఛన్లు అందించాలని వినతి



జోన్ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

జ్ఞానాపురం, ఏప్రిల్ 2: ఇళ్ల వద్దే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక పింఛన్లు అందిలే చర్యలు తీసుకుకోవాలని కోరుతూ మంగళవారం టీడీపీ నాయకులు జోన్-5 జోనల్ కార్యాలయ సూపరింటెండెంట్ టి.ఎస్.ఎన్ రాజుకు వినతి పత్రమిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు పింఛన్ల పంపిణీ విషయంలో అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు. ఎక్కువ సంఖ్యలో సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉన్నారని వారితో రెండు రోజుల్లో పింపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయవచ్చని, ఆ దిశగా ఆలోచన చేయాలని ఈసందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు శరగడం రాజశేఖర్, గల్లా చిన్నా, నాయకులు సీతారాం, వైటీర్, పెంటకోట అజయ్, దాడి సోమేష్, సురేశ్ పాల్గొన్నారు.

19 ఎంఎం తుపాకీ, రెండు బులెట్లతో ముగ్గురు అరెస్టు



స్వాధీనం చేసుకున్న తుపాకీ, బులెట్లు

ఆరిలోవ, ఏప్రిల్ 2 : చినగదిలి సాయిబాబా గుడి జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం 19 ఎంఎం తుపాకీ, రెండు బులెట్లతో ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఆరిలోవ సీఐ గోవిందరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. చినగదిలికి చెందిన నక్క లోకేష్ అలియాస్ కిట్టు, గొలగాని శివకుమార్ యాదవ్, కొంగరాణి ప్రవీణ్ అనుమతి లేని 19 ఎంఎం తుపాకీ, రెండు బులెట్లు అమ్మకానికి ప్రయత్నిస్తున్నట్టు పోలీసులకు సమాచారం వచ్చింది. ఈమేరకు ఆరిలోవ ఎస్ఐ కృష్ణ సిబ్బందితో కలిసి చినగదిలిలో మాటు వేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. తుపాకీతో పాటు రెండు బులెట్లు స్వాధీనం చేసుకున్నారు. కాగా వీటిని 2018లో మృతి చెందిన రౌడీ షీటర్ కోరాడ సాయి, నక్క లోకేశ్ వద్ద ఉంచమని ఇచ్చినట్టు పోలీ సుల విచారణలో తేలింది. అప్పటి నుంచి లోకేశ్ వీటిని తన వద్ద భద్రంగా ఉంచాడు. వీటిని తన స్నేహితులైన శివకుమార్, ప్రవీణ్‌కు చూపించడంతో ముగ్గురు కలిసి అమ్మకానికి ప్రయత్నించగా పోలీసులకు పట్టుబడ్డారు. వారిని అరెస్టు చేసిరిమాండ్‌కు తరలించినట్టు సీఐ చెప్పారు.

కర్రతో కొట్టి గాయపరిచారని ఫిర్యాదుపై కేసు నమోదు

సీతంపేట, ఏప్రిల్ 2: తనకు ఇవ్వాల్సిన డబ్బు అడిగితే, కర్రలతో కొట్టి గాయపరిచారంటూ ఒక వ్యక్తి నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపినవివరాలివి..అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌కి చెందిన దొడ్డి సురేశ్ అక్కయ్యపాలెంలో ఫైనాన్స్ ఆఫీస్‌ను నడుపుతున్నాడు. ఈ క్రమంలో 2022లో దొడ్డి కిరణ్ అనే వ్యక్తి వచ్చి తనకు సంబంధించిన బంగారం వేరే ఫైనాన్స్ కంపెనీలో ఉందని దీనికి గాను రూ.47 లక్షలు చెల్లించాలని తెలిపాడు. ఆ అభరణాలను దొడ్డి సురేష్ రూ.47 లక్షలు ఇచ్చి విడిపించాడు. రోజులు గడుస్తున్న బంగారు అభరణాలను విడిపించుకోలేదు. ఈ క్రమంలో మార్చి 27వ తేదీన గొడవ జరిగింది. దీంతో దొడ్డి కిరణ్, దొడ్డి సాయి అనే ఇద్దరు కలిసి దొడ్డి సురేష్‌కు కర్రతో కొట్టి గాయపరిచారు. ఈ నేపథ్యంలో సురేష్ ఏప్రిల్ 2వ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా నూకలమ్మ పండుగ



నక్కవానిపాలెం నూకలమ్మ అమ్మవారి పూజ జంగడితో దేవుడమ్మ

సీతమ్మధార, ఏప్రిల్ 2: గ్రేటర్ 24వ వార్డు నక్కవానిపాలెంలో కొప్పెన వారి దొడ్డిలోని గ్రామదేవత నూకలమ్మ అమ్మవారి పండుగను మంగళవారం గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి పూజ సామగ్రి గల జంగడిని, గ్రామదేవత ప్రతిమలను దేవుడమ్మ భక్తురాలు కామక్షి తలపై పెట్టి పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చారు. గ్రామస్థులు పసుప నీటితో స్నానాలు చేయించి పసుపు, కుంకుమతో మొక్కులు తీర్చుకున్నారు.



పూజలందుకుంటున్న నూకాలమ్మ

పైడిమాంబ మారువారం పండగ

కంచరపాలెం: ఆర్పీపేటలో కొలువైఉన్న శ్రీ పైడితల్లమ్మ మారువారం పండగ మంగళవారం ఘనంగా జరిగింది. అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. సాయంత్రం గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మారువారం పండగతో ఉత్సవాలు ముగిశాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయం వద్ద ప్రసాత వితరణ జరిగింది.

రోడ్డుకు అడ్డంగా నిర్మాణ సామగ్రితో అవస్థలు



41 వార్డు ప్రధాన రోడ్డుపై వేసిన సిమెంటు పలకలు

జ్ఞానాపురం, ఏప్రిల్ 2: జీవీఎంసీ 41వ వార్డులో పలు ప్రాంతాల్లో రహదారిపై నిల్వ చేస్తున్న భవననిర్మాణ సామగ్రితో స్థానికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిమెంటు దిమ్మలు ఇసుక, పిక్క, ఐరన్ తుక్కును కుప్పలుగా పోసి రాకపోకలకు వీలులేకుండా మూసేస్తున్నారు. జ్ఞానాపురం ప్రధానరహదారిలో బీఆర్‌టీఎస్ సేవా మార్గంలో గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. కాలువ నిర్మాణ పనులను జీవీఎంసీ గుత్తేదారులకు అప్పగించింది. ఆ పనులు కోసం ఇలా రోడ్డుపై దారిలేకుండా నిర్మాణ సామగ్రిని, సిమెంటు పలకలు రోడ్డు పొడుగునా వేయడంపై స్థానికులు ఆ గ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇలా రోడ్డుపై డంపింగ్ చేయడం నిలదీస్తున్నారు. దీనిపై వారిని ప్రశ్నిస్తే జీవీఎంసీ పనులు చేపడుతున్నామని, ఇబ్బందులుంటాయని సమాధానమిస్తున్నారని పలువురు వాపోతున్నారు. రాకపోకలకు ఇబ్బం దులు కలిగేలా పనులు చేస్తున్న గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

భోజనంలో పురుగులు

... 5వ పేజీ తరువాయి

నాలుగు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. గతంలో ఏడాదికి రూ.4,250 ఉన్న ఫీజును ప్రస్తుతం రూ.8 వేలకు పెంచారన్నారు. అదనంగా చెల్లించే మొత్తానికి బిల్లులు ఇవ్వడం లేదని, దీనిపై వార్డెన్‌ను అడుగుతున్నా స్పందించడం లేదన్నారు. అదనపు ఫీజు వసూలు చేయాలంటే కనీసం నోటీసులు ఇవ్వాలని, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే డబ్బులు చెల్లించాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారని విద్యార్థులు వాపోయారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని విద్యార్థినులు వాపోయారు.

చర్చలకు పిలిచి బెదిరింపులు

విద్యార్థినుల ఆందోళన విషయం తెలుసుకున్న ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శశిభూషన్, ఏయూ ఓఎస్‌డీ ప్రొఫెసర్ కృష్ణమోహన్, ఇతర అధికారులు చర్చలకు పిలిచారు. అయితే, విద్యార్థినులు ఇబ్బందులు తెలుసుకోవాల్సిన అధికా రులు..సమస్యలు చెప్పేందుకు ముందుకువచ్చిన వారిని బెదిరించే ప్రయత్నం చేశారు. 'నీ పేరేంటి, ఏ బ్రాంచ్..' అంటూ అధికారులు గట్టిగాప్రశ్నించడంతో విద్యార్థినులు తమ ఇబ్బందులను చెప్పుకునేందుకు భయపడ్డారు. తమ సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు బెదిరించే ప్రయత్నం చేయడం దారుణమంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయమై ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శశిభూషణ్‌మాట్లాడుతూ విద్యార్థినులు ఇబ్బందులను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేవాడినన్నారు. వారి సమస్యలను కాగితంపై రాసి ఇవ్వాలని సూచించినట్టు చెప్పారు.

'ఉత్తర' కూటమి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 2: ఉత్తర నియోజకవర్గ కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజును 44వ వార్డులో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణుకుమార్‌రాజు కుమార్తె శ్యామల దీపిక, టీడీపీ, బీజేపీ నాయకులు కొయిలాడ వెంకటేశ్, మళ్ల లక్ష్మి, రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల 'రాజీ'డ్రామా!

- తొలుత ఎమ్మెల్యే, జడ్పీటీసీ సభ్యుల సమక్షంలో లేఖల ప్రదర్శన
- రాజీనామా లేఖల్లో జగన్ రుణం తీర్చుకుంటామని ప్రస్తావన
- ఎంపీడీవోకు సమర్పించకముందే వైసీపీకి అనుకూలంగా నినాదాలు
- నిబంధనలకు వ్యతిరేకమంటున్న నిపుణులు

పరవాడ (అనకాపల్లి జిల్లా), ఏప్రిల్ 2: ఎన్నికల నిబంధనలు కఠినతరం కావడంతో వైసీపీ అనుకూల వలంటీర్లు రాజీనామా డ్రామాలు ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానాం గ్రామానికి చెందిన 23 మంది వలంటీర్లు ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా పనిచేసేందుకు వీలుగా రాజీనామా చేశారు. ఈ వ్యవహారంలో ఓ వైసీపీ నేత కీలకపాత్ర పోషించినట్టు సమాచారం. అయితే వీరంతా తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేసిన తర్వాతే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. అయితే తానాం గ్రామానికి చెందిన 23 మంది వలంటీర్లు తమరాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేయకుండానే సోమవారం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు సమక్షంలో ప్రదర్శించారు. అంతేకాకుండా 'జై జగన్...అదీప్‌రాజ్ నాయకత్వం వర్థిల్లాలంటూ' నినాదాలు చేశారు. దీంతో పాటు జగన్ రుణం తీర్చుకుంటామని రాజీనామా పత్రాల్లో రాయడం చర్చనీయాంశమవుతుంది. కాగా సోమవారమే రాజీనామా చేసినట్టు ప్రకటించిన వలంటీర్లు మంగళవారం వాటిని మండల పరిషత్ కార్యాలయానికి పంపారు. ఈ విషయాన్ని మండల పరిషత్ ఏవో రాంబాబు వద్ద ప్రస్తావించగా రాజీనామా పత్రాలు మంగళవారమే తమ కార్యాలయానికి చేరాయని నిర్ధారించారు. పంచాయతీ కార్యదర్శి మహేష్‌ను వివరణ కోరగా తమ కార్యాలయానికి ఎవరూ రాజీనామా పత్రాలందజేయలేదన్నారు. ఇదిలావుండగా ఈ విషయాన్ని ఎంపీడీవో కీర్తి వద్ద ప్రస్తావించగా సోమవారమే వలంటీర్లు రాజీనామా పత్రాలు కార్యాలయానికి అందజేశారని చెప్పడం గమనార్హం. ఈవ్యవహారంలో వైసీపీ నేతలకు అనుకూలంగా ఎంపీడీవో వ్యవహరించడం చర్చనీయాంశమవుతోంది.

చర్యలు తీసుకోవాలి

వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేయకముందే ఎమ్మెల్యే అదీప్‌రాజ్, జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు సమక్షంలో వైసీపీ అనుకూల నినాదాలు చేయడం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనని తానాం సర్పంచ్ కన్నూరి దేవి మండిపడ్డారు. కోడ్‌ను బేఖాతరు చేసిన వలంటీర్లతో పాటు ఎమ్మెల్యే జడ్పీటీసీ సభ్యులపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు.

చెత్తపైనా పన్ను!

... 5వ పేజీ తరువాయి

భవనాలకు నెలకు రూ.120, అదే మురికివాడల్లోని నివాసాలైతే రూ.60 చొప్పున, కమర్షియల్ కేటగిరీ అయితే నెలకు కనిష్ఠంగా రూ.200 నుంచి గరిష్ఠంగా రూ.15 వేల వరకూ వసూలు చేసేలా 2021 జూన్‌లో కౌన్సిల్ తీర్మానం చేసింది. కమర్షియల్ కేటగిరిలో ఫైవ్ స్టార్, సెవెన్‌స్టార్ హోటళ్లు రూ.15 వేలు, త్రీ స్టార్ లాడ్జిలు అయితే రూ.పది వేలు, 40 పడకల కంటే ఎక్కువ కలిగిన క్లినిక్‌లు, ల్యాబ్‌లు, ఆస్పత్రులైతే రూ.పది వేలు, 2,500-5 వేలు చదరపు అడుగుల మధ్య ఉండే ఫంక్షన్‌హాళ్లు అయితే రూ.7,500, ఐదు వేల చదరపు అడుగులు పైబడితే రూ.15 వేలు, బార్ అండ్ రెస్టారెంట్లు రూ.మూడు వేలు, వెయ్యి చదరపు అడుగులు పైబడిన రెస్టారెంట్లు, హోటళ్లు రూ.1,500, ఫాస్ట్‌ఫుడ్, తోపుడుబండ్ల వ్యాపారులు, జ్యూస్ షాపులు రూ.300, బేకరీలు, స్వీట్‌షాపులు రూ.350, చికెన్ దుకాణాలు రూ.700, కూరగాయల వ్యాపారులు, పండ్ల వ్యాపారులు రూ.200 చొప్పున చెత్త పన్ను కింద చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఏడో తేదీలోగా చెల్లించకపోతే జరిమానాగా రూ.150 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని జీవీఎంసీ పేర్కొంది. యూజర్ చార్జీల వసూలును టీడీపీ సహా విపక్షాల కార్పొరేటర్లు వ్యతిరేకించినప్పటికీ కౌన్సిల్‌లో అధికార పార్టీకి మెజారిటీ ఉండడంతో ఏకపక్షంగా తీర్మానాన్ని ఆమోదించుకుంది. 2021 నవంబరు నుంచి యూజర్‌చార్జీల వసూలు ప్రారంభించారు. దీనిప్రకారం జీవీఎంసీ పరిధిలోని రెసిడెన్షియల్ కేటగిరీలోని 5,87,910 అసెస్‌మెంట్ల నుంచి రూ.7.05 కోట్లు, కమర్షియల్ కేటగిరిలోని 25,722 అసెస్‌మెంట్ల నుంచి రూ.69.83 లక్షలు చొప్పున మొత్తం నెలకు రూ.7.77 కోట్లు వసూలు అవుతుందని అధికారులు అంచనా వేశారు.

ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత

యూజర్ చార్జీలు వసూలు పట్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. చెత్త సేకరణకు సిబ్బంది సక్రమంగా రావడం లేదని, వాహనాలు ఇంటింటికీ రావడం లేదని, దానిపై అధికారులు దృష్టిపెట్టకుండా యూజర్ చార్జీలు చెల్లించాలంటూ ఒత్తిడి చేయడం ఏమిటంటూ సచివాలయ సిబ్బందిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొన్నిచోట్ల అయితే తిరగబడ్డారు. దీంతో వార్డు సచివాలయం సిబ్బంది వెనకడుగు వేశారు. అయితే అధికారులు మాత్రం ఎలాగైనా యూజర్ చార్జీలను ప్రజల నుంచి రాబట్టాల్సిందేనంటూ శానిటేషన్ సెక్రటరీలపై ఒత్తిడి చేయడంతోపాటు నెలవారీ టార్గెట్‌లు విధించారు. వీటిని అందుకోలేని వారికి చార్జిమెమోలు ఇవ్వడం, విధుల నుంచి సస్పెండ్ చేయడం వంటి చర్యలతో వారిపై మరింత ఒత్తిడి పెంచడంతో వారు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ ప్రజల నుంచి యూజర్ చార్జీల చెల్లింపు పట్ల సానుకూలత కనిపించలేదు. దీంతో ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయంటూ సిబ్బంది బెదిరింపులకు పాల్పడడంతో కొంతమంది తప్పనిసరి పరిస్థితుల్లో యూజర్ చార్జీలను చెల్లించాల్సి వచ్చింది.

అంతంతమాత్రంగానే వసూళ్లు

యూజర్ చార్జీలు వసూలుకు రాష్ట్రప్రభుత్వం, జీవీఎంసీ అధికారులు ఎంత ఒత్తిడి చేసినా ప్రజల నుంచి పెద్దగా స్పందన మాత్రం కనిపించలేదనే చెప్పుకోవాలి. ప్రతి నెలా రూ.7.74 కోట్లు వసూలు కావాల్సి ఉన్నప్పటికీ ఒక్క నెలకూడా 40 శాతానికి మించి వసూలు కాకపోవడం ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు అద్దంపడుతోంది. యూజర్ చార్జీలు వసూలు ప్రారంభించిన 2021 నవంబరు నుంచి క్రమంగా పెంచుకుంటూ నెలవారీ టార్గెట్‌లో 40 శాతం వరకూ వసూలవుతోంది. ఎన్నికలు సమీపించడంతో వసూళ్లపై ప్రభుత్వం ఒత్తిడి తగ్గించేసింది. దీంతో గత ఏడాది డిసెంబరులో 22.38 శాతం, ఈ ఏడాది జనవరిలో 9.48 శాతం, ఫిబ్రవరిలో 14.11 శాతం, మార్చిలో 2.99 శాతం మాత్రమే వసూలైంది.

చెత్తపై పన్ను విధించిన సీఎంగా చరిత్రలో మిగిలిపోతారు



ఇప్పటివరకూ చాలాప్రభుత్వాలను చూశాం. చెత్తపై పన్ను విధించిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో మిగిలిపోతారు. ప్రజలకు అవసరం లేనిఉచిత పథకాలు పెట్టి, ఎన్నడూ వినని చెత్త పన్నుపేరిట ప్రజలపై ఆర్థిక భారం మోపడం ప్రభుత్వానికి తగదు.

\- కె.చంద్రమ్మ, గాజువాక

పంత్ వర్సెస్ శ్రేయాస్

... 5వ పేజీ తరువాయి

ఒక వికెట్ కూడా పడగొట్టలేదు. ఏదేమైనా సీఎస్‌కేపై సాధించిన విజయం, హోమ్ గ్రౌండ్‌లో ఆడనుండడం ఢిల్లీ క్యాపిటల్స్‌కు, వరుస విజయాలు, ఆల్‌రౌండర్ రసూల్ ఫామ్‌లో ఉండడం కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కలిసివచ్చే అంశాలని చెప్పవచ్చు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు రిషబ్ పంత్, కోల్‌కతా నైట్ రైడర్స్‌కు శ్రేయాస్ అయ్యర్ నాయకత్వం వహిస్తున్నారు. మ్యాచ్ బుధవారం రాత్రి 7.30 గంటల నుంచి ప్రారంభం కానున్నది. అందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తిచేశారు. కాగా ఇరుజట్ల ఆటగాళ్లు మంగళవారం సాయంత్రం ముమ్మర సాధన చేశారు.

ముసుగు తొలగింది

... 5వ పేజీ తరువాయి

ఓటర్ల వివరాలు తీసుకోవడం, ఓటర్లకు కానుకలు పంపిణీ చేయడం చేశారు. నగరంలో కార్పొరేటర్లు, గ్రామాల్లో ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు, నాయకులు వారిని (వలంటీర్లను) పార్టీ క్రియాశీలక కార్యకర్తల్లా భావిస్తున్నారు.

ప్రస్తుతం ఎన్నికల సంఘం ఆంక్షలు విధించిన నేపథ్యంలో నాయకులు ఎక్కడికక్కడే సమావేశాలు నిర్వహించి, వలంటీరు పోస్టుకు రాజీనామాలు చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారు. అలా చేస్తే నెలకు రూ.15 వేలు వరకు ఇస్తామని ఆశ చూపుతున్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే అందరినీ వలంటీర్లుగా తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. ఈ మూడు నెలలు పార్టీకి పనిచేయాలని, ఏ అధికారి ఏమీ అనకుండా తాము చూసుకుంటామని హామీ ఇచ్చారు. తమ చేతులు మీదుగానే నియమించిన వలంటీర్లను ఆయా నాయకులు రెండు రోజుల నుంచి ఇళ్లకు పిలిచి మూకుమ్మడిగా రాజీనామాలు చేయిస్తున్నారు. ఇది గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా ఉంది. రాజీనామాకు కారణం ఏమి రాశారు? అనే విషయాన్ని అధికారులు వెల్లడించడం లేదు. అధికార పార్టీకి భయపడి ఆ పత్రాలను బయటపెట్టడం లేదు. పోస్టులకు రాజీనామా చేసినవారు ఎన్నికల ప్రచారంలో కీలకపాత్ర పోషించకూడదని అధికారులు హెచ్చరించడం లేదు. అలా చేస్తే ఏ ఉద్యోగాలు రావని కూడా చెప్పడం లేదు. వారు కూడా అధికార పార్టీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నారు.

ఇదీ అసలు కారణం?

కేంద్ర ఎన్నికల సంఘం మూడేళ్లకు పైబడిన అధికారులను ఆయా ప్రాంతాల నుంచి బదిలీ చేసినట్టే...గత నాలుగేళ్లుగా గ్రామాలు, వార్డుల్లో పనిచేస్తున్న వలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం కాకూడదని స్పష్టంచేసింది. ప్రతి నెలా వీరి ద్వారా ఇంటింటికీ సంక్షేమ పథకాలు, పెన్షన్లు ఇస్తున్నందున ఓటర్లు ప్రభావితం అయ్యే అవకాశం ఉందని, ఆ పనులు కూడా వారికి అప్పగించవద్దని ఆదేశించింది. ఏప్రిల్ ఒకటో నుంచి పింఛన్ల పంపిణీ బాధ్యతలు ఇవ్వవద్దని సూచించింది. దీనిని అధికార పార్టీ వైసీపీ జీర్ణించుకోలేకపోయింది. అసలు పింఛన్లు ఇవ్వడానికి నిధులు లేవనే విషయం దాచిపెట్టి, ప్రతిపక్ష పార్టీలు కుట్ర వల్లే ఇదంతా జరుగుతున్నదని దుష్ప్రచారం ప్రారంభించింది. పేదలు, వృద్ధులకు పింఛన్లు సకాలంలో ఇవ్వడం కష్టమేనని ప్రచారం ప్రారంభించింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో బుధవారం నుంచి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీకి ఏర్పాట్లుచేసింది.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

... 5వ పేజీ తరువాయి

ఎంపీడీవో రవికుమార్ తెలిపారు.

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానాం గ్రామానికి చెందిన 23 మంది వలంటీర్లు ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా పనిచేసేందుకు వీలుగా రాజీనామా చేశారు. ఈ వ్యవహారంలో ఓ వైసీపీ నేత కీలకపాత్ర పోషించినట్టు సమాచారం.

కశింకోట మండలంలో 104 మంది రాజీనామా

అనకాపల్లి జిల్లా కశింకోట మేజర్ పంచాయతీ పరిధిలోని నాలుగు సచివాలయాల పరిధిలో 89 మంది వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కాగా మొత్తం 91 మంది ఉండగా వారిలో ఇద్దరు గతంలోనే రాజీనామా చేశారురు. ఈ మేరకు వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్లు, వేలిముద్ర పరికరాన్ని అందజేశారని పంచాయతీ కార్యదర్శి రమేష్ తెలిపారు.

15 మంది వలంటీర్లు రాజీనామా

కశింకోట మండలం బయ్యవరం గ్రామానికి చెందిన 14 మంది వలంటీర్లు, విస్సన్నపేట గ్రామానికి చెందిన ఒక వలంటీరు మంగళవారం రాజీనామా చేశారని ఎంపీడీవో శేషుబాబు తెలిపారు. తమ వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేశామని వారు ఇచ్చిన లేఖలో పేర్కొన్నట్టు చెప్పారు. కాగా ఎన్నికల కమిషన్ ఆదేశాల నేపథ్యంతో తమ వద్ద ఉన్న ట్యాబ్‌లు, సెల్‌ఫోన్లు తిరిగి ఇచ్చేశారని ఎంపీడీవో తెలిపారు.

అనకాపల్లిలో ఒకరు...

జీవీఎంసీ 11వ వార్డు సచివాలయంలో వలంటీర్‌గా పనిచేస్తున్న శరగోపం వెంకటవిజయ ఉద్యోగానికి రాజీనామా చేస్తూ లేఖ ఇచ్చినట్టు అనకాపల్లి జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు మంగళవారం తెలిపారు.

ఆటిజంపై వర్క్‌షాప్

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 2: ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా కృష్ణ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జగన్నాధపురంలోని ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ పిడియాట్రిషియన్ రాజశేఖర్ హాజరై ఆటిజం అంశాలపై దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సొసైటీ వ్యవస్థాపకురాలు సుచిత్ర, సైకియాట్రిస్ట్ మానస రామ్, పిడియాట్రిస్ట్ ఫణి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈవో సోమేశ్వరరావు

గోపాలపట్నం, ఏప్రిల్ 2: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గోపాలపట్నం ఎంఈవో-1 సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక లక్ష్మీ నగర్ ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం వంటిదన్నారు. ఈ సందర్భంగా ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎం.మోహనరావు, దుర్గేశ్, బీఎల్‌వో చంద్రశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

అగనంపూడి, ఏప్రిల్ 2: జీవీఎంసీ 85వ వార్డు పరిధి పెదమడక శివారు కర్రివానిపాలెంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు లయన్స్ క్లబ్ ప్రతినిధి కె.హనుమంతరావు తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ శిబిరంలో కంటి వ్యాధిగ్రస్తులకు పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ నెల స్టీల్‌ప్లాంట్‌లో 99 మంది ఉద్యోగులు పదవీ విరమణ

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 2: స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న 99 మంది ఉద్యోగులు ఏప్రిల్ నెలలో పదవీ విరమణ చేయనున్నారు. ఉక్కు కర్మాగారంలో ఏటా జూన్, జూలై నెలల్లో పదవీ విరమణలు ఎక్కువగా జరుగుతాయి. కానీ ఈసారి మాత్రం గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చి నెలలో అత్యధికులు పదవీ విరమణ చేశారు. ప్లాంట్‌లో నెల నెలకు ఉద్యోగుల సంఖ్య తక్కువవుతున్నా కొత్తగా నియామకాలు చేపట్టడం లేదు. దీంతో ఉన్న ఉద్యోగులపైనే పని భారం పెరుగుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

వేపగుంట, ఏప్రిల్ 2: పురుషోత్తపురం ఫీడర్ పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్నందున మంగళవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు వేపగుంట ఏఈ డీవీ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా పురుషోత్తపురం, గోకులధాంకాలనీ, టీచర్స్ కాలనీ, సేనాతివానిపాలెం, తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

చెట్ల కొమ్మలు తొలగింపు

ఆటోనగర్, ఏప్రిల్ 2: జీవీఎంసీ 71వ వార్డు కుంచుమాంబ కాలనీ, ఆటోనగర్‌లలో పలు కాలనీల్లో మంగళవారం విద్యుత్ వైర్లను తాకుతున్న పలు చెట్ల కొమ్మలను సంబంధిత సిబ్బంది తొలగించారు. చెట్ల కొమ్మల వల్ల తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లుతున్నట్టు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తుండడంతో వాటిని తొలగించినట్టు విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారు.

అప్పన్నను దర్శించుకున్న క్రికెట్ కోచ్ భరత్ అరుణ్



సింహాచలం, ఏప్రిల్ 2 : వరాహలక్ష్మీనృసింహస్వామిని ఐపీఎల్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ (కెకెఆర్) బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆహ్వానం పలి కారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకున్న ఆయన అంతరాలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపించారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

సినిమా గైడ్

- **ఓం భీం బుష్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, శారద, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), శ్రీకన్య2 (గాజువాక), దుర్గ (మధురవాడ), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **భీమా :** రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక), రాములమ్మ (తగరపువలస)
- **లైన్ మ్యాన్ :** లీలామహల్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక)
- **యమధీర :** మౌర్య (గోపాలపట్నం)
- **గామి :** జగదాంబ, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **ప్రేమలు :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మి (గాజువాక), నటరాజ్ (పెందుర్తి), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 18, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 20, పచ్చిమిర్చి 42, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 22, క్యాబేజ్ 22, క్యారెట్ 26, దొండకాయలు 20, బంగాళా దుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 28, అల్లం (పాతది) 155, బరబటి 26, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 95, గోరుచిక్కుడు 28, దోస కాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 165, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 54, ఆగాకర 52, పొటల్స్ 46, కీరదోస 24, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 30 , కంద 60, దేముడు చిక్కుడు 64, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 55, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	113
ఫారం ధర	--	133
విత్ స్కిన్	--	236
స్కిన్‌లెస్	--	246

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..

ఎన్నాళ్లిలా..!

- ఆరేళ్లుగా నిర్మాణానికి నోచుకోని రోడ్డు
- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న రెండు గ్రామాల ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

గోపాలపట్నం, ఏప్రిల్ 2: మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలోని రెండు గ్రామాలను కలిపే రహదారిని నిర్మించడం కోసం సుమారు ఏడేళ్ల క్రితం ప్రారంభించిన పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో ఇరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆరు సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఈ రహదారి పనులను పూర్తి చేసేందుకు ఇటు ప్రజాప్రతినిధులు కానీ అటు అధికారులు గానీ చర్యలు చేపట్టకపోవడం దారుణమని మండి పడుతున్నారు.

జీవీఎంసీ 89, 92 వార్డులలోని కొత్తపాలెం, వెంకటాపురం గ్రామాల మధ్య గల రహదారికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ప్రస్తుతం కొత్తపాలెం గ్రామం చుట్టూ గల అండర్ పాస్‌వేల నుంచి భారీ వాహనాలు రాకపోకలు సాగించేందుకు వీల్లేకుండా ఉన్నాయి. గతంలో ఈ మార్గం నుంచే భారీ వాహనాలు రాకపోకలు సాగించేవి. అయితే ఈ మార్గంలో కూడా అండర్ పాస్‌వేకు మరమ్మతులు చేపట్టే క్రమంలో అండర్ పాస్‌వే ఎత్తును తగ్గించడంతో భారీ వాహనాలు రాకపోకలు సాగించేందుకు అవకాశం లేకుండా పోయింది. కాగా ఈ మార్గం నుంచి నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఈ మార్గం రెండు గ్రామాలకు దగ్గర దారి కావడంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ రహదారిని నిర్మించేందుకు 2017లో పనులు ప్రారంభించారు. వెంకటాపురం సమీపంలోని యూజీడీ ప్లాంట్ నుంచి కొంత దూరం వరకు రోడ్డు నిర్మాణం


రాళ్లు తేలి దారుణంగా ఉన్న సంతోష్‌నగర్ కాలనీ నుంచి వెంకటాపురం గ్రామానికి వెళ్లే రహదారి

చేపట్టి అసంపూర్తిగా విడిచిపెట్టేశారు. ఇలా రహదారిని అసంపూర్తిగా విడిచిపెట్టి ఏడేళ్లు గడుస్తున్నా దీని గురించి పట్టించుకునే నాథులే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. రాళ్లు తేలిన ఈ మార్గం నుంచి రాకపోకలు సాగించేందుకు నానాపాట్లు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.

ఇకనైనా రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయరూ..

ఏడేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన వెంకటాపురం-కొత్తపాలెం గ్రామాల మధ్య గల రహదారి నిర్మాణ పనులను ఇకనైనా పూర్తి చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మార్గంలో ఉన్న అండర్ పాస్‌వే కింద రహదారి నిర్మాణానికి రైల్వే అనుమతి లేనందున పనులు చేపట్టడం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే అండర్ పాస్‌వేలో కాకుండా మిగతా రహదారినైనా నిర్మించాలని ఈ రెండు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఇందుకోసం ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని వారు కోరుతున్నారు.


హిమాచల్‌నగర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్


నాయీ బ్రాహ్మణులతో ఆనంద్‌కుమార్, తదితరులు

వైసీపీ అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలు

'పశ్చిమ' అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం, ఏప్రిల్ 2: వైసీపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే నవరత్నాలతో పాటు మరిన్ని ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసే విధంగా అధిష్ఠానం మేనిఫెస్టో రూపొందిస్తుందని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. 59వ వార్డు పరిధి హిమాచల్‌నగర్‌లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రజల పార్టీ అని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, అన్ని వార్డుల్లో వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు, నాడు-నేడు పేరుతో విద్యాలయాల అభివృద్ధి, తదితర వాటిని అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు ఇన్‌చార్జి పుల్లె సురేశ్, అధ్యక్షుడు రేవల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

నాయీ బ్రాహ్మణులకు భరోసా

కొత్తనక్కవానిపాలెంలోని వైసీపీ కార్యాలయంలో ఏడు వార్డులకు చెందిన నాయీ బ్రాహ్మణులు ఆనంద్ కుమార్‌ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవదాయశాఖ ఆలయాల పాలకవర్గ కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు పదవులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చిన ఏకైక సీఎం జగన్ అని అన్నారు. త్వరలో నాయీ బ్రాహ్మణుల కోసం సామాజిక భవనాన్ని నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, మల్కాపురం నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు చల్లపల్లి అప్పలరాజు, కె.శ్రీనివాస్, పి.శేషు, రాజు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

40వ వార్డులో 'ఆడారి' సోదరి ప్రచారం

గ్రేటర్ 40వ వార్డు ఏకేసీ కాలనీలో ఆడారి ఆనంద్ కుమార్ సోదరి ఎలమంచిలి మునిసిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో..

గోపాలపట్నం: గోపాలపట్నం బంక్ పరిసర ప్రాంతాల్లో వైసీపీ 'పశ్చిమ' అభ్యర్థి ఆనంద్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత ఏడాది సచివాలయాల పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ చేయాలి

'పశ్చిమ' కూటమి అభ్యర్థి గణబాబు

వేపగుంట, ఏప్రిల్ 2: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వలంటీర్ల ద్వారా కాకుండా ఇతర ఉద్యోగులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి పి.గణబాబు కోరారు. ఈ మేరకు వేపగుంట జోనల్ కార్యాలయంలో మంగళవారం టీడీపీ కార్పొరేటర్లతో కలిసి జెడ్సీ హైమావతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీని టీడీపీ అడ్డుకుంటుందని దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పీలా గోవింద్, దాడి వెంకటరమేశ్, బొమ్మిడి రమణ, రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.


జెడ్సీ హైమావతికి వినతిపత్రం అందజేస్తున్న గణబాబు, తదితరులు


రాజులపాలెంలో శ్రీవారి ఆలయంలో సామూహిక పూజల్లో పాల్గొన్న భక్తులు

వేంకటేశ్వరస్వామికి సామూహిక పూజలు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 2: జీవీఎంసీ 87వ వార్డు పరిధి రాజులపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ధ్వజస్తంభానికి జలాదివాసం క్షీరాదివాసం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, బాలాగ్ని స్వీకారం, యాగశాల ప్రవేశం, అఖండ స్థాపన, చక్రాబ్జ మండల పూజ, తదితర పూజాది కార్యక్రమాలతో పాటు హోమాలు, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించారు. ఈ నెల ఐదున త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి చేతుల మీదుగా ఆళ్వారుల విగ్రహాలు, శ్రీరామానుజ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కూటమి విజయం తథ్యం: 'గాజువాక' అభ్యర్థి పల్లా

గాజువాక, ఏప్రిల్ 2: త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి విజయంతో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 66వ వార్డులో మంగళవారం చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని సీఎం జగన్ కోల్పోయారని, వైసీపీ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయిందన్నారు. పింఛన్ల పంపిణీలో వైసీపీ దుర్మార్గాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు ప్రసాదుల శ్రీనివాసరావు, కోన తాతారావు, గోమాడ వాసు, తిప్పల రమణారెడ్డి, ముర్తజా, ఎండీ రఫీ, గంధం వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.


66వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు

'ఎన్ని కుట్రలు చేసినా వైసీపీని ఓడించలేరు'

మల్కాపురం, ఏప్రిల్ 2: తెలుగుదేశం, దాని మిత్ర పక్షాలు ఎన్ని కుట్రలు చేసినా వైసీపీని ఓడించలేరని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు ఎస్‌కే రెహమాన్, రెహ్మాన్, పి.ఉషారాణి పేర్కొన్నారు. కొత్తనక్కవానిపాలెంని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విశాఖలో ఎంపీ స్థానంతో పాటు ఏడు నియోజకవర్గాల్లోనూ తమ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ జి.లావణ్య, వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.బద్రీనాథ్, మాజీ కార్పొరేటర్ పి.కనకరాజు, నాయకులు బి.నాగభూషణం, ఎ.రామ్‌ప్రసాద్, పి.సురేశ్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా పోలిపిల్లి అమ్మవారి పండుగ



వేపగుంట, ఏప్రిల్ 2: అప్పన్నపాలెం పరిసర ప్రాంతాల ఇలవేల్పు పోలిపిల్లి అమ్మవారి పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమపూజలు జరిపారు. పెందుర్తి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పరసలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పీతల విష్ణుమూర్తి, పి.అప్పలరాజు, పి.వెంకటరావు, ఎస్.దేముడు, బి.సురేశ్, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెంలో..

అక్కిరెడ్డిపాలెం: అక్కిరెడ్డిపాలెం పరిసర ప్రాంతాల ప్రజల ఇలవేల్పు పోలిపల్లి అమ్మవారి పండుగను ఘనంగా జరిపారు. వేకువజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. మంత్రి, వైసీపీ 'గాజువాక' అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 'గాజువాక' కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, కార్పొరేటర్ గుడివాడ అనూష, తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఘనంగా పైడిమాంబ మారువారం పండుగ

అగనంపూడి, ఏప్రిల్ 2: జీవీఎంసీ 85వ వార్డు పరిధి పెదమడక ఉక్కు నిర్వాసిత గ్రామాల ఆరాధ్య దేవత పైడిమాంబ మారువారం పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేక వస్త్రాలు, పుష్పాలతో అలంకరించి పూజలు ఏశారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పైడిమాంబను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పలువురు మహిళలు లలిత, విష్ణు సహస్రనామ పారాయణాలను పఠించారు. సాయంత్రం భక్తి గీతాలు, భజన కార్యక్రమాలను చేపట్టారు.

బడులు రెండు పూటలా తెరిస్తే గుర్తింపు రద్దు

ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం

విశాఖపట్నం, ఏప్రిల్ 2: వేసవి దృష్ట్యా ప్రభుత్వం ఒంటి పూట బడులు మాత్రమే నిర్వహించాలని ఆదేశించిందని,దీన్ని ఉల్లంఘిస్తే పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం హెచ్చరించారు. మంగళవారం ఆయన ఎంవీపీ కాలనీలో విలేకరులతో మాట్లాడారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలు రెండు పూటలా బడులు నిర్వహిస్తున్నట్టు ఫిర్యాదులు అందాయని, తక్షణమే ఒంటి పూట బడులు నిర్వహించేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామన్నారు. ఈమేరకు జిల్లా కలెక్టర్లు, డీఈఓలకు కమిషన్ ఛైర్మన్ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.


రహదారిపై ప్రమాదకరంగా నిలిచిన విరిగిన గేటు

లారీ ఢీకొని విరిగిన ఆటోనగర్ రైల్వే గేటు

ఆటోనగర్, ఏప్రిల్ 2: ఆటోనగర్‌లో రైల్వే క్రాసింగ్ గేటును ఓ లారీ ఢీకొనడంతో అది విరిగిపోయింది. అయితే ఆ సమయంలో రైలు రావడంతో పలువురు వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. మంగళవారం సాయంత్రం ఒక మినీ వ్యాన్ రైల్వే ఢీకొని వెళ్లిపోయింది. దీంతో ఆ గేటు విరిగిపోయింది. అదృష్టవశాత్తు ఎవరిపైనా ఆ గేటు పడకపోవడంతో అందరూ ఊపిరి అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఇక్కడి రైల్వే గేట్లను అవసరం ఉన్నా.. లేకున్నా పలుమార్లు వేస్తుండటంతో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆటోనగర్, వీఎస్ఈజెడ్‌కు విధులకు వెళ్లే కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకసారి గేటు వేస్తే కనీసం 20 నిమిషాల నుంచి అరగంట వరకు తెరవడం లేదని పలువురు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి ఒకవైపు గేటు వేసి మరోవైపు గేటు తీసి ఉంచడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు చెబుతున్నారు. ఇక్కడ పూర్తి కావాల్సిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబీ) పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉంది.

రెండు లారీలు ఢీ: ఓ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు


దెబ్బతిన్న లారీ ముందు భాగం

అగనంపూడి, ఏప్రిల్ 2: రెండు లారీలు ఢీకొనడంతో ఒక డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. జాతీయ రహదారి అగనంపూడి కూడలికి సమీపంలో మంగళవారం ఈ ప్రమాదం జరిగింది. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాజువాక నుంచి అనకాపల్లి వైపు వెళుతున్న ఒక లారీ వెళుతుంది. అదే మార్గంలో వెనక నుంచి వస్తున్న మరో లారీ ముందు వెళుతున్న దానిని ఓవర్ టేక్ చేసే క్రమంలో బలంగా ఢీకొంది. దీంతో వెనక లారీలో ఉన్న డ్రైవర్ దొరబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే లారీ క్యాబిన్‌తో పాటు ముందు భాగం దెబ్బతింది. గాయపడిన లారీ డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పదవీ విరమణ చేసిన సైనికుడికి ఘన స్వాగతం


ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి రమేశ్‌కు స్వాగతం పలికిన మాజీ సైనికులు, తదితరులు

గాజువాక, ఏప్రిల్ 2: దేశ ఆర్మీలో 17ఏళ్ల పాటు సర్వీసు చేసి పదవి విరమణ చేసి మంగళవారం నడుపూరు ప్రాంతానికి విచ్చేసిన సైనికుడు సర్కాన రమేష్‌కు నడుపూరు ప్రాంత వాసులు ఘన స్వాగతం పలికారు. దేశ సేవలో 17ఏళ్ల పాటు సర్వీసు చేసినందుకు గాను ఊరేగింపుగా నడుపూరు జంక్షన్ నుంచి ఇంటికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ సైనికులు, పెద్ద ఎత్తున ఈ ప్రాంత వాసులు పాల్గొన్నారు.

పెందుర్తి' కాంగ్రెస్ అభ్యర్థిగా భగత్



పెందుర్తి, ఏప్రిల్ 1: పెందుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పిరిడి భగత్‌ను పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఖరారు చేశారు. ఆర్ఆర్‌వీ పురానికి చెందిన భగత్ రాష్ట్ర అడ్మిన్ ఆర్గనైజేషన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఆయన బీటెక్, లా, ఎంబీఏ చేశారు. 2017-19లో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రెసిడెంట్‌గా పనిచేశారు. 2019 ఎన్నికల్లోనూ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన పోటీ చేసి ఓటమి చెందారు.

'ఫించన్ల ఆలస్యానికి చంద్రబాబే కారణం'

ఎన్.ఎ.డి. జంక్షన్ ఏప్రిల్ 2: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు వర్గం ఫిర్యాదుల వల్లే పేదలకు పింఛన్లు అందజేయడంలో జాప్యం చోటుచేసుకుందని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకురాలు పేడాడ రమణ కుమారి ఆరోపించారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇళ్ల వద్దకు పింఛన్, సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న అక్కసుతో చంద్రబాబు కుట్ర చేసి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుక్కా ప్రసాద్‌రెడ్డి, ముర్రేవాణి నానాజీ, గల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడాలి

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 2: ప్రభుత్వ రంగ పరిశ్రమల ధ్యేయమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం కావాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 1,146వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను విక్రయాలకు పెడుతున్న కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మౌనం వల్లే కేంద్రం ముందుకు వెళ్లాలని యోచిస్తుందన్నారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరిగితే వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అధ్వానంగా హెచ్‌బీ కాలనీ రోడ్డు


రాళ్లు తేలిన రహదారి

పెదగంట్యాడ, ఏప్రిల్ 2: బీసీ రోడ్డు నుంచి హౌసింగ్ బోర్డు కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇది తారు రోడ్డు అనే ఆనవాళ్లు కూడా లేకుండా పోయింది. తారు రోడ్డు లేయర్ అంతా లేచి పోయి మట్టి రోడ్డులా దర్శనమిస్తోంది. పదేళ్ల క్రితం వేసిన ఈ రోడ్డుకు సకాలంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం దారుణంగా మారింది. హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి బీసీ రోడ్డుకు రావాల్సిన వాహనచోదకులు, పాదచారులు ప్రత్యామ్నాయ మార్గాలలో రాకపోకలు సాగిస్తున్నారంటే ఈ రోడ్డు దుస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. హౌసింగ్ బోర్డు కాలనీలో ఉంటున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, గంగవరం పోర్టు కార్మికులు విధులకు రాకపోకలు సాగించేందుకు ఈ రోడ్డును వినియోగించుకునేవారు. రోడ్డు పూర్తిగా పాడవ్వడంతో ఇప్పుడు చాలామంది ఈ మార్గంలో రాకపోకలు చేయడం లేదు. దీనికి ప్రత్యామ్నాయంగా పెదగంట్యాడ మెయిన్ రోడ్డు నుంచి హౌసింగ్ బోర్డు కాలనీకి రాకపోకలు సాగిస్తున్నారు. విశాలంగా ఉన్న ఈ రోడ్డు రాళ్లు తేలి ఇబ్బందికరంగా మారినా స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డును ఆధునీకరించాలని కోరుతున్నారు.

5 నుంచి రైల్వే అంతర్ శాఖల క్రీడా పోటీలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 2: తూర్పుకోస్తా రైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో ఈనెల ఐదు నుంచి జరగనున్న డివిజనల్ అంతర్ శాఖ క్రీడా పోటీల (క్రీడా మేళా) ప్రచార పోస్టర్‌ను డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. వాల్తేరు రైల్వే క్రీడా సముదాయంలో మే తొమ్మిది వరకు జరిగే ఈ మేళాలో అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్, బాడీ బిల్డింగ్, క్యారమ్, క్రికెట్, చెస్, ఫుట్‌బాల్, కబడ్డీ, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహు, స్పోర్ట్సు ఆఫీసర్ ప్రవీణ్ భాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వర్ణ పుష్పాలంకరణలో కనకమహాలక్ష్మి


అలంకరణలో అమ్మవారు

పూర్ణామార్కెట్, ఏప్రిల్ 2: వన్‌టౌన్ బురుజుపేటలోని కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు మంగళవారం స్వర్ణ పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7గంటలనుంచి 8 వరకు అష్టదళ పద్మారాధనను అర్చకులు ఉభయదాతలతో నిర్వహించారు. అనంతరం 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. ప్రతీ మంగళవారం నిర్వహించే అష్టదళ పద్మారాధన సేవల్లో పాల్గొన దలచిన దంపతులు రూ.1116 టిక్కెట్ రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఈవో శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్టు

సీతంపేట, ఏప్రిల్ 2: మద్యంతో సీతమ్మధార ప్రాంతంలో నివాసముంటున్న ఒక మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ద్వారకా పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పి.లక్ష్మి అనే ఆమె వద్ద కవర్‌లో 14 మద్యం బాటిళ్ల వి క్రయించడానికి సిద్ధం చేసింది. సమాచారం రావడంతో దాడి చేసి ఆమెను అరెస్టు చేశారు. ద్వారకా స్టేషన్ సీఐ ఎస్.రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు.

క్రీడా శిక్షణ శిబిరాలతో మేలు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 2: యువత శారీరక, మానసికపరంగా ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడా శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మంజుల అన్నారు. కళాశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన వివిధ క్రీడల వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత ఎక్కువ సమయంలో ఫోన్‌లతో గడుపుతూ ఊహ ప్రపంచానికి అలవాటు పడి నిజ జీవితంలో సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాన్ని కోల్పోతున్నారని అభిప్రాయపడ్డారు. ఇలాంటి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

'జర్నలిస్టుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి'

మహరాణిపేట, ఏప్రిల్ 2: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను టీడీపీ ఎన్నికల మేనిఫేస్టోలో చేర్చి భరోసా కల్పించాలని జర్నలిస్టు సంఘాల నేతలు కోరారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఎమ్ శ్రీ భరత్, గండిబాబ్జీలకు వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై వారితో చర్చించారు. ఇళ్ల స్థలాల సమస్య పెండింగ్‌లో ఉందని, జీవో విడుదల చేసినా ప్రక్రియను పూర్తి చేయలేదని తెలిపారు. ఇతర రాష్ట్రాలలో మాదిరిగా జర్నలిస్టులకు రూ. 10వేల పెన్షన్ అందించాలని కోరారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఉచితంగా అందజేయాలని కోరారు. నాయకులు పీ సత్యనారాయణ, కే చంద్రమోహన్, కమల్ కుమార్, ఆర్ అబ్బాస్, ఎం శ్రీహరి, నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యతో నిత్యం నరకయాతన

- తాటిచెట్లపాలెం 28 బస్టాప్ జంక్షన్ వద్ద దుస్థితి
- గంటల తరబడి ట్రాఫిక్ జామ్
- పరిష్కారం చూపని యంత్రాంగం

కంచరపాలెం, ఏప్రిల్ 2: తాటిచెట్లపాలెం 28బస్టాప్ జంక్షన్ దగ్గర నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుండడటంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాటిచెట్లపాలెం జాతీయ రహదారి సిగ్నల్ పాయింట్‌కు అతి సమీపంలో ఉన్న ఈ జంక్షన్ వద్ద నిత్యం వాహనాలు రద్దీ అధికంగా ఉంటుంది. ఇక్కడినుంచి న్యూకోలనీ మీదుగా నగరంలో వెళ్లేవారు, 80 ఫీట్ రోడ్డు నుంచి కంచరపాలెం వైపు పాటు జాతీయ రహదారి సిగ్నల్ పాయింట్ నుంచి వచ్చేవాహనాలు ఇక్కడ ట్రాఫిక్‌లో చిక్కుకుని అంతరాయం కలుగుతుంది. ఇక్కడ జంక్షన్ వద్ద ట్రాఫిక్ పరిస్థితి సమస్యను చక్కదిద్దడానికి పోలీసులు చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. రోజూ ఇక్కడి ట్రాఫిక్‌లో న్యూకాలనీ రైల్వే స్టేడియం వరకు వాహనాలు నిలిచిపోతుండడంతో చోదకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఈ జంక్షన్ దగ్గర సిగ్నల్ వ్యవస్థ ఉన్నప్పటికీ సమస్య జటిలంగానే ఉంటోంది. సాయంత్రం వేళలో వెళ్లాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు.


జంక్షన్ వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన వాహనాలు

గీతం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం


శిబిరంలో బీపీ చూపించుకుంటున్న బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు

మాధవధార, ఏప్రిల్ 2 ; గ్రేటర్ 50వవార్డు తెన్నేటినగర్‌లో మంగళవారం ఉచిత వైద్య సేవల శిబిరం నిర్వహించారు. గీతం డెంటల్ వైద్యులు, జింసర్ ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలుత ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు ముఖ్య అతిథిగా వచ్చి ఈశిబిరాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. తెన్నేటినగర్, మాధవధార, మురళీనగర్ ప్రాంతాల నుంచి ప్రజలు శిబిరంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు సనపల.వరప్రసాద్ తెలిపారు. జనసేన నాయకులు బి.రఘు, బిజెపి నాయకులు కార్యక్రమంలో ఉన్నారు.

'జగన్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలి'


36వ వార్డులో వంశీకృష్ణ ప్రచారం

జగదాంబ కూడలి, ఏప్రిల్ 2: అబద్ధాలతో పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని దక్షిణ నియోజవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి వంశీ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల పర్యటనలో భాగంగా 36వ వార్డు నీలమ్మగుడి నుంచి నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి ప్ర చారం చేపట్టారు. ఎస్సీలను దగా చేసిన వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పలుచోట్ల ప్రజలను కోరారు. టీడీపీ సీనియర్ వార్డు మహిళా నాయకురాలు కేదారిలక్ష్మి, జనసేన వార్డు ఇన్‌చార్జి ప్రసాద్ రెడ్డి, టీడీపీ వార్డు అధ్యక్షుడు గణపతిరావు, బుచ్చారాము రెడ్డి, చిన్న రహమాన్, ముస్లిం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

జ్ఞానాపురం: వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మే స్థితిలో లేదని దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణ అన్నారు. మంగళవారం జ్ఞానాపురం ప్రాం తంలో స్థానిక టీడీపీ, బీజేపీ నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. వార్డు టీడీపీ అధ్యక్షుడు ఐతిమదుబాబు, జనసేన నాయకులు అంతోని శేఖర్, చినకుమార్, ఐతి రవి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల వద్దే పింఛన్లు అందించాలని వినతి


జోన్ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

జ్ఞానాపురం, ఏప్రిల్ 2: ఇళ్ల వద్దే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక పింఛన్లు అందిలే చర్యలు తీసుకుకోవాలని కోరుతూ మంగళవారం టీడీపీ నాయకులు జోన్-5 జోనల్ కార్యాలయ సూపరిండెంట్ టి.ఎస్.ఎన్ రాజుకు వినతి పత్రమిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు పింఛన్ల పంపిణీ విషయంలో అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు. ఎక్కువ సంఖ్యలో సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉన్నారని వారితో రెండు రోజుల్లో పింపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయవచ్చని, ఆ దిశగా ఆలోచన చేయాలని ఈసందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు శరగడం రాజశేఖర్, గల్లా చిన్నా, నాయకులు సీతారాం, వైటీర్, పెంటకోట అజయ్, దాడి సోమేష్, సురేశ్ పాల్గొన్నారు.

19 ఎంఎం తుపాకీ, రెండు బులెట్లతో ముగ్గురు అరెస్టు


స్వాధీనం చేసుకున్న తుపాకీ, బులెట్లు

ఆరిలోవ, ఏప్రిల్ 2 : చినగదిలి సాయిబాబా గుడి జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం 19 ఎంఎం తుపాకీ, రెండు బులెట్లతో ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఆరిలోవ సీఐ గోవిందరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. చినగదిలికి చెందిన నక్క లోకేష్ అలియాస్ కిట్టు, గొలగాని శివకుమార్ యాదవ్, కొంగరాణి ప్రవీణ్ అనుమతి లేని 19 ఎంఎం తుపాకీ, రెండు బులెట్లు అమ్మకానికి ప్రయత్నిస్తున్నట్టు పోలీసులకు సమాచారం వచ్చింది. ఈమేరకు ఆరిలోవ ఎస్ఐ కృష్ణ సిబ్బందితో కలిసి చినగదిలిలో మాటు వేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. తుపాకీతో పాటు రెండు బులెట్లు స్వాధీనం చేసుకున్నారు. కాగా వీటిని 2018లో మృతి చెందిన రౌడీ షీటర్ కోరాడ సాయి, నక్క లోకేశ్ వద్ద ఉంచమని ఇచ్చినట్టు పోలీ సుల విచారణలో తేలింది. అప్పటి నుంచి లోకేశ్ వీటిని తన వద్ద భద్రంగా ఉంచాడు. వీటిని తన స్నేహితులైన శివకుమార్, ప్రవీణ్‌కు చూపించడంతో ముగ్గురు కలిసి అమ్మకానికి ప్రయత్నించగా పోలీసులకు పట్టుబడ్డారు. వారిని అరెస్టు చేసిరిమాండ్‌కు తరలించినట్టు సీఐ చెప్పారు.

కర్రతో కొట్టి గాయపరిచారని ఫిర్యాదుపై కేసు నమోదు

సీతంపేట, ఏప్రిల్ 2: తనకు ఇవ్వాల్సిన డబ్బు అడిగితే, కర్రలతో కొట్టి గాయపరిచారంటూ ఒక వ్యక్తి నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపినవివరాలివి..అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌కి చెందిన దొడ్డి సురేశ్ అక్కయ్యపాలెంలో ఫైనాన్స్ ఆఫీస్‌ను నడుపుతున్నాడు. ఈ క్రమంలో 2022లో దొడ్డి కిరణ్ అనే వ్యక్తి వచ్చి తనకు సంబధించిన బంగారం వేరే ఫైనాన్స్ కంపెనీలో ఉందని దీనికి గాను రూ.47 లక్షలు చెల్లించాలని తెలిపాడు. ఆ అభరణాలను దొడ్డి సురేష్ రూ.47 లక్షలు ఇచ్చి విడిపించాడు. రోజులు గడుస్తున్న బంగారు అభరణాలను విడిపించుకోలేదు. ఈ క్రమంలో మార్చి 27వ తేదీన గొడవ జరిగింది. దీంతో దొడ్డి కిరణ్, దొడ్డి సాయి అనే ఇద్దరు కలిసి దొడ్డి సురేష్‌కు కర్రతో కొట్టి గాయపరిచారు. ఈ నేపథ్యంలో సురేష్ ఏప్రిల్ 2వ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా నూకలమ్మ పండుగ


నక్కవానిపాలెం నూకలమ్మ అమ్మవారి పూజ జంగడితో దేవుడమ్మ

సీతమ్మధార, ఏప్రిల్ 2: గ్రేటర్ 24వ వార్డు నక్కవానిపాలెంలో కెప్టెన్ వారి దొడ్డిలోని గ్రామదేవత నూకలమ్మ అమ్మవారి పండుగను మంగళవారం గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి పూజ సామగ్రి గల జంగడిని, గ్రామదేవత ప్రతిమలను దేవుడమ్మ భక్తురాలు కామక్షి తలపై పెట్టి పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చారు. గ్రామస్థులు పసుప నీటితో స్నానాలు చేయించి పసుపు, కుంకుమతో మొక్కులు తీర్చుకున్నారు.


పూజలందుకుంటున్న నూకాలమ్మ

పైడిమాంబ మారువారం పండగ

కంచరపాలెం: ఆర్పీపేటలో కొలువైఉన్న శ్రీ పైడితల్లమ్మ మారువారం పండగ మంగళవారం ఘనంగా జరిగింది. అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. సాయంత్రం గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మారువారం పండగతో ఉత్సవాలు ముగిశాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయం వద్ద ప్రసాత వితరణ జరిగింది.

చెత్తపైనా పన్ను!

... 5వ పేజీ తరువాయి

భవనాలకు నెలకు రూ.120, అదే మురికివాడల్లోని నివాసాలైతే రూ.60 చొప్పున, కమర్షియల్ కేటగిరీ అయితే నెలకు కనిష్ఠంగా రూ.200 నుంచి గరిష్ఠంగా రూ.15 వేల వరకూ వసూలు చేసేలా 2021 జూన్‌లో కౌన్సిల్ తీర్మానం చేసింది. కమర్షియల్ కేటగిరిలో ఫైవ్ స్టార్, సెవెన్‌స్టార్ హోటళ్ల రూ.15 వేలు, త్రీ స్టార్ లాడ్జిలు అయితే రూ.పది వేలు, 40 పడకల కంటే ఎక్కువ కలిగిన క్లినిక్‌లు, ల్యాబ్‌లు, ఆస్పత్రులైతే రూ.పది వేలు, 2,500-5 వేలు చదరపు అడుగుల మధ్య ఉండే ఫంక్షన్‌హాళ్లు అయితే రూ.7,500, ఐదు వేల చదరపు అడుగులు పైబడితే రూ.15 వేలు, బార్ అండ్ రెస్టారెంట్లు రూ.మూడు వేలు, వెయ్యి చదరపు అడుగులు పైబడిన రెస్టారెంట్లు, హోటళ్లు రూ.1,500, ఫాస్ట్‌ఫుడ్, తోపుడుబండ్ల వ్యాపారులు, జ్యూస్ షాపులు రూ.300, బేకరీలు, స్వీట్‌షాపులు రూ.350, చికెన్ దుకాణాలు రూ.700, కూరగాయల వ్యాపారులు, పండ్ల వ్యాపారులు రూ.200 చొప్పున చెత్త పన్ను కింద చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఏడో తేదీలోగా చెల్లించకపోతే జరిమానాగా రూ.150 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని జీవీఎంసీ పేర్కొంది. యూజర్ చార్జీల వసూలును టీడీపీ సహా విపక్షాల కార్పొరేటర్లు వ్యతిరేకించినప్పటికీ కౌన్సిల్‌లో అధికార పార్టీకి మెజారిటీ ఉండడంతో ఏకపక్షంగా తీర్మానాన్ని ఆమోదించుకుంది. 2021 నవంబరు నుంచి యూజర్‌చార్జీల వసూలు ప్రారంభించారు. దీనిప్రకారం జీవీఎంసీ పరిధిలోని రెసిడెన్షియల్ కేటగిరీలోని 5,87,910 అసెస్‌మెంట్ల నుంచి రూ.7.05 కోట్లు, కమర్షియల్ కేటగిరిలోని 25,722 అసెస్‌మెంట్ల నుంచి రూ.69.83 లక్షలు చొప్పున మొత్తం నెలకు రూ.7.77 కోట్లు వసూలు అవుతుందని అధికారులు అంచనా వేశారు.

ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత

యూజర్ చార్జీలు వసూలు పట్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. చెత్త సేకరణకు సిబ్బంది సక్రమంగా రావడం లేదని, వాహనాలు ఇంటింటికీ రావడం లేదని, దానిపై అధికారులు దృష్టిపెట్టకుండా యూజర్ చార్జీలు చెల్లించాలంటూ ఒత్తిడి చేయడం ఏమిటంటూ సచివాలయ సిబ్బందిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొన్నిచోట్ల అయితే తిరగబడ్డారు. దీంతో వార్డు సచివాలయం సిబ్బంది వెనకడుగు వేశారు. అయితే అధికారులు మాత్రం ఎలాగైనా యూజర్ చార్జీలను ప్రజల నుంచి రాబట్టాల్సిందేనంటూ శానిటేషన్ సెక్రటరీలపై ఒత్తిడి చేయడంతోపాటు నెలవారీ టార్గెట్‌లు విధించారు. వీటిని అందుకోలేని వారికి చార్జిమెమోలు ఇవ్వడం, విధుల నుంచి సస్పెండ్ చేయడం వంటి చర్యలతో వారిపై మరింత ఒత్తిడి పెంచడంతో వారు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ ప్రజల నుంచి యూజర్ చార్జీల చెల్లింపు పట్ల సానుకూలత కనిపించలేదు. దీంతో ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయంటూ సిబ్బంది బెదిరింపులకు పాల్పడడంతో కొంతమంది తప్పనిసరి పరిస్థితుల్లో యూజర్ చార్జీలను చెల్లించాల్సి వచ్చింది.

అంతంతమాత్రంగానే వసూళ్లు

యూజర్ చార్జీలు వసూలుకు రాష్ట్రప్రభుత్వం, జీవీఎంసీ అధికారులు ఎంత ఒత్తిడి చేసినా ప్రజల నుంచి పెద్దగా స్పందన మాత్రం కనిపించలేదనే చెప్పుకోవాలి. ప్రతి నెలా రూ.7.74 కోట్లు వసూలు కావాల్సి ఉన్నప్పటికీ ఒక్క నెలకూడా 40 శాతానికి మించి వసూలు కాకపోవడం ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు అద్దంపడుతోంది. యూజర్ చార్జీలు వసూలు ప్రారంభించిన 2021 నవంబరు నుంచి క్రమంగా పెంచుకుంటూ నెలవారీ టార్గెట్‌లో 40 శాతం వరకూ వసూలవుతోంది. ఎన్నికలు సమీపించడంతో వసూళ్లపై ప్రభుత్వం ఒత్తిడి తగ్గించేసింది. దీంతో గత ఏడాది డిసెంబరులో 22.38 శాతం, ఈ ఏడాది జనవరిలో 9.48 శాతం, ఫిబ్రవరిలో 14.11 శాతం, మార్చిలో 2.99 శాతం మాత్రమే వసూలైంది.

చెత్తపై పన్ను విధించిన సీఎంగా చరిత్రలో మిగిలిపోతారు



ఇప్పటివరకూ చాలాప్రభుత్వాలను చూశాం. చెత్తపై పన్ను విధించిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో మిగిలిపోతారు. ప్రజలకు అవసరం లేనిఉచిత పథకాలు పెట్టి, ఎన్నడూ వినని చెత్త పన్నుపేరిట ప్రజలపై ఆర్థిక భారం మోపడం ప్రభుత్వానికి తగదు.

- కె.చంద్రమ్మ, గాజువాక

పంత్ వర్సెస్ శ్రేయాస్

... 5వ పేజీ తరువాయి

ఒక వికెట్ కూడా పడగొట్టలేదు. ఏదేమైనా సీఎస్‌కేపై సాధించిన విజయం, హోమ్ గ్రౌండ్‌లో ఆడనుండడం ఢిల్లీ క్యాపిటల్స్‌కు, వరుస విజయాలు, ఆల్‌రౌండర్ రసూల్ ఫామ్‌లో ఉండడం కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కలిసివచ్చే అంశాలని చెప్పవచ్చు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు రిషబ్ పంత్, కోల్‌కతా నైట్ రైడర్స్‌కు శ్రేయాస్ అయ్యర్ నాయకత్వం వహిస్తున్నారు. మ్యాచ్ బుధవారం రాత్రి 7.30 గంటల నుంచి ప్రారంభం కానున్నది. అందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తిచేశారు. కాగా ఇరుజట్ల ఆటగాళ్లు మంగళవారం సాయంత్రం ముమ్మర సాధన చేశారు.

ముసుగు తొలగింది

... 5వ పేజీ తరువాయి

ఓటర్ల వివరాలు తీసుకోవడం, ఓటర్లకు కానుకలు పంపిణీ చేయడం చేశారు. నగరంలో కార్పొరేటర్లు, గ్రామాల్లో ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు, నాయకులు వారిని (వలంటీర్లను) పార్టీ క్రియాశీలక కార్యకర్తల్లా భావిస్తున్నారు.

ప్రస్తుతం ఎన్నికల సంఘం ఆంక్షలు విధించిన నేపథ్యంలో నాయకులు ఎక్కడికక్కడే సమావేశాలు నిర్వహించి, వలంటీరు పోస్టుకు రాజీనామాలు చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారు. అలా చేస్తే నెలకు రూ.15 వేలు వరకు ఇస్తామని ఆశ చూపుతున్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే అందరినీ వలంటీర్లుగా తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. ఈ మూడు నెలలు పార్టీకి పనిచేయాలని, ఏ అధికారి ఏమీ అనకుండా తాము చూసుకుంటామని హామీ ఇచ్చారు. తమ చేతులు మీదుగానే నియమించిన వలంటీర్లను ఆయా నాయకులు రెండు రోజుల నుంచి ఇళ్లకు పిలిచి మూకుమ్మడిగా రాజీనామాలు చేయిస్తున్నారు. ఇది గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా ఉంది. రాజీనామాకు కారణం ఏమి రాశారు? అనే విషయాన్ని అధికారులు వెల్లడించడం లేదు. అధికార పార్టీకి భయపడి ఆ పత్రాలను బయటపెట్టడం లేదు. పోస్టులకు రాజీనామా చేసినవారు ఎన్నికల ప్రచారంలో కీలకపాత్ర పోషించకూడదని అధికారులు హెచ్చరించడం లేదు. అలా చేస్తే ఏ ఉద్యోగాలు రావని కూడా చెప్పడం లేదు. వారు కూడా అధికార పార్టీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నారు.

ఇదీ అసలు కారణం?

కేంద్ర ఎన్నికల సంఘం మూడేళ్లకు పైబడిన అధికారులను ఆయా ప్రాంతాల నుంచి బదిలీ చేసినట్టే...గత నాలుగేళ్లుగా గ్రామాలు, వార్డుల్లో పనిచేస్తున్న వలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం కాకూడదని స్పష్టంచేసింది. ప్రతి నెలా వీరి ద్వారా ఇంటింటికీ సంక్షేమ పథకాలు, పెన్షన్లు ఇస్తున్నందున ఓటర్లు ప్రభావితం అయ్యే అవకాశం ఉందని, ఆ పనులు కూడా వారికి అప్పగించవద్దని ఆదేశించింది. ఏప్రిల్ ఒకటో నుంచి పింఛన్ల పంపిణీ బాధ్యతలు ఇవ్వవద్దని సూచించింది. దీనిని అధికార పార్టీ వైసీపీ జీర్ణించుకోలేకపోయింది. అసలు పింఛన్లు ఇవ్వడానికి నిధులు లేవనే విషయం దాచిపెట్టి, ప్రతిపక్ష పార్టీలు కుట్ర వల్లే ఇదంతా జరుగుతున్నదని దుష్ప్రచారం ప్రారంభించింది. పేదలు, వృద్ధులకు పింఛన్లు సకాలంలో ఇవ్వడం కష్టమేనని ప్రచారం ప్రారంభించింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో బుధవారం నుంచి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీకి ఏర్పాట్లుచేసింది.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

... 5వ పేజీ తరువాయి

ఎంపీడీవో రవికుమార్ తెలిపారు.

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానాం గ్రామానికి చెందిన 23 మంది వలంటీర్లు ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా పనిచేసేందుకు వీలుగా రాజీనామా చేశారు. ఈ వ్యవహారంలో ఓ వైసీపీ నేత కీలకపాత్ర పోషించినట్టు సమాచారం.

కశింకోట మండలంలో 104 మంది రాజీనామా

అనకాపల్లి జిల్లా కశింకోట మేజర్ పంచాయతీ పరిధిలోని నాలుగు సచివాలయాల పరిధిలో 89 మంది వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కాగా మొత్తం 91 మంది ఉండగా వారిలో ఇద్దరు గతంలోనే రాజీనామా చేశారురు. ఈ మేరకు వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్లు, వేలిముద్ర పరికరాన్ని అందజేశారని పంచాయతీ కార్యదర్శి రమేష్ తెలిపారు.

15 మంది వలంటీర్లు రాజీనామా

కశింకోట మండలం బయ్యవరం గ్రామానికి చెందిన 14 మంది వలంటీర్లు, విస్సన్నపేట గ్రామానికి చెందిన ఒక వలంటీరు మంగళవారం రాజీనామా చేశారని ఎంపీడీవో శేషుబాబు తెలిపారు. తమ వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేశామని వారు ఇచ్చిన లేఖలో పేర్కొన్నట్టు చెప్పారు. కాగా ఎన్నికల కమిషన్ ఆదేశాల నేపథ్యంతో తమ వద్ద ఉన్న ట్యాబ్‌లు, సెల్‌ఫోన్లు తిరిగి ఇచ్చేశారని ఎంపీడీవో తెలిపారు.

అనకాపల్లిలో ఒకరు...

జీవీఎంసీ 11వ వార్డు సచివాలయంలో వలంటీర్‌గా పనిచేస్తున్న శరగోపం వెంకటవిజయ ఉద్యోగానికి రాజీనామా చేస్తూ లేఖ ఇచ్చినట్టు అనకాపల్లి జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు మంగళవారం తెలిపారు.

ఆటిజంపై వర్క్‌షాప్

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 2: ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా కృష్ణ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జగన్నాథపురంలోని ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ పిడియాట్రిషియన్ రాజశేఖర్ హాజరై ఆటిజం అంశాలపై దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సొసైటీ వ్యవస్థాపకురాలు సుచిత్ర, సైకియాట్రిస్ట్ మానస రామ్, పిడియాట్రిస్ట్ ఫణి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా నిర్మాణ సామగ్రితో అవస్థలు


41 వార్డు ప్రధాన రోడ్డుపై వేసిన సిమెంటు పలకలు

జ్ఞానాపురం, ఏప్రిల్ 2: జీవీఎంసీ 41వ వార్డులో పలు ప్రాంతాల్లో రహదారిపై నిల్వ చేస్తున్న భవననిర్మాణ సామగ్రితో స్థానికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిమెంటు దిమ్మలు ఇసుక, పిక్క, ఐరన్ తుక్కును కుప్పలుగా పోసి రాకపోకలకు వీలులేకుండా మూసేస్తున్నారు. జ్ఞానాపురం ప్రధానరహదారిలో బీఆర్‌టీఎస్ సేవా మార్గంలో గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. కాలువ నిర్మాణ పనులను జీవీఎంసీ గుత్తేదారులకు అప్పగించింది. ఆ పనులు కోసం ఇలా రోడ్డుపై దారిలేకుండా నిర్మాణ సామగ్రిని, సిమెంటు పలకలు రోడ్డు పొడుగునా వేయడంపై స్థానికులు ఆ గ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇలా రోడ్డుపై డంపింగ్ చేయడం నిలదీస్తున్నారు. దీనిపై వారిని ప్రశ్నిస్తే జీవీఎంసీ పనులు చేపడుతున్నామని, ఇబ్బందులుంటాయని సమాధానమిస్తున్నారని పలువురు వాపోతున్నారు. రాకపోకలకు ఇబ్బం దులు కలిగేలా పనులు చేస్తున్న గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

భోజనంలో పురుగులు

... 5వ పేజీ తరువాయి

నాలుగు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. గతంలో ఏడాదికి రూ.4,250 ఉన్న ఫీజును ప్రస్తుతం రూ.8 వేలకు పెంచారన్నారు. అదనంగా చెల్లించే మొత్తానికి బిల్లులు ఇవ్వడం లేదని, దీనిపై వార్డెన్‌ను అడుగుతున్నా స్పందించడం లేదన్నారు. అదనపు ఫీజు వసూలు చేయాలంటే కనీసం నోటీసులు ఇవ్వాలని, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే డబ్బులు చెల్లించాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారని విద్యార్థులు వాపోయారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని విద్యార్థినులు వాపోయారు.

చర్చలకు పిలిచి బెదిరింపులు

విద్యార్థినుల ఆందోళన విషయం తెలుసుకున్న ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శశిభూషన్, ఏయూ ఓఎస్‌డీ ప్రొఫెసర్ కృష్ణమోహన్, ఇతర అధికారులు చర్చలకు పిలిచారు. అయితే, విద్యార్థినులు ఇబ్బందులు తెలుసుకోవాల్సిన అధికా రులు..సమస్యలు చెప్పేందుకు ముందుకువచ్చిన వారిని బెదిరించే ప్రయత్నం చేశారు. 'నీ పేరేంటి, ఏ బ్రాంచ్..' అంటూ అధికారులు గట్టిగాప్రశ్నించడంతో విద్యార్థినులు తమ ఇబ్బందులను చెప్పుకునేందుకు భయపడ్డారు. తమ సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు బెదిరించే ప్రయత్నం చేయడం దారుణమంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయమై ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శశిభూషణ్‌మాట్లాడుతూ విద్యార్థినులు ఇబ్బందులను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేవాడినన్నారు. వారి సమస్యలను కాగితంపై రాసి ఇవ్వాలని సూచించినట్టు చెప్పారు.

'ఉత్తర' కూటమి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 2: ఉత్తర నియోజకవర్గ కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజును 44వ వార్డులో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణుకుమార్‌రాజు కుమార్తె శ్యామల దీపిక, టీడీపీ, బీజేపీ నాయకులు కొయిలాడ వెంకటేశ్, మళ్ల లక్ష్మి, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల 'రాజీ'డ్రామా!

- తొలుత ఎమ్మెల్యే, జడ్పీటీసీ సభ్యుల సమక్షంలో లేఖల ప్రదర్శన
- రాజీనామా లేఖల్లో జగన్ రుణం తీర్చుకుంటామని ప్రస్తావన
- ఎంపీడీవోకు సమర్పించకముందే వైసీపీకి అనుకూలంగా నినాదాలు
- నిబంధనలకు వ్యతిరేకమంటున్న నిపుణులు

పరవాడ (అనకాపల్లి జిల్లా), ఏప్రిల్ 2: ఎన్నికల నిబంధనలు కఠినతరం కావడంతో వైసీపీ అనుకూల వలంటీర్లు రాజీనామా డ్రామాలు ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానాం గ్రామానికి చెందిన 23 మంది వలంటీర్లు ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా పనిచేసేందుకు వీలుగా రాజీనామా చేశారు. ఈ వ్యవహారంలో ఓ వైసీపీ నేత కీలకపాత్ర పోషించినట్టు సమాచారం. అయితే వీరంతా తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేసిన తర్వాతే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. అయితే తానాం గ్రామానికి చెందిన 23 మంది వలంటీర్లు తమరాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేయకుండానే సోమవారం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసి రాజు సమక్షంలో ప్రదర్శించారు. అంతేకాకుండా 'జై జగన్....అదీప్‌రాజ్ నాయకత్వం వర్ధిల్లాలంటూ' నినాదాలు చేశారు. దీంతో పాటు జగన్ రుణం తీర్చుకుంటామని రాజీనామా పత్రాల్లో రాయడం చర్చనీయాంశమవుతుంది. కాగా సోమవారమే రాజీనామా చేసినట్టు ప్రకటించిన వలంటీర్లు మంగళవారం వాటిని మండల పరిషత్ కార్యాలయానికి పంపారు. ఈ విషయాన్ని మండల పరిషత్ ఏవో రాంబాబు వద్ద ప్రస్తావించగా రాజీనామా పత్రాలు మంగళవారమే తమ కార్యాలయానికి చేరాయని నిర్ధారించారు. పంచాయతీ కార్యదర్శి మహేష్‌ను వివరణ కోరగా తమ కార్యాలయానికి ఎవరూ రాజీనామా పత్రాలందజేయలేదన్నారు. ఇదిలా వుండగా ఈ విషయాన్ని ఎంపీడీవో కీర్తి వద్ద ప్రస్తావించగా సోమవారమే వలంటీర్లు రాజీనామా పత్రాలు కార్యాలయానికి అందజేశారని చెప్పడం గమనార్హం. ఈవ్యవహారంలో వైసీపీ నేతలకు అనుకూలంగా ఎంపీడీవో వ్యవహరించడం చర్చనీయాంశమవుతోంది.

చర్యలు తీసుకోవాలి

వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేయకముందే ఎమ్మెల్యే అదీప్‌రాజ్, జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు సమక్షంలో వైసీపీ అనుకూల నినాదాలు చేయడం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనని తానాం సర్పంచ్ కన్నూరి దేవి మండిపడ్డారు. కోడ్‌ను బేఖాతరు చేసిన వలంటీర్లతో పాటు ఎమ్మెల్యే జడ్పీటీసీ సభ్యులపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, ఏప్రిల్ 2 : విమ్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ ఇందిరానగర్ ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్ త్రీ ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందిరానగర్, రాజీవ్‌నగర్, ఆదర్శనగర్, సుంధరనగర్, రవీంద్ర నగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని సూచించారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 2 : మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ విజయరాంపురం గ్రామానికి చెందిన బమ్మిడి సూరిబాబు (40) సోమవారం నుంచి కనిపించడం లేదని అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సూరిబాబు వ్యవసాయ కూలి పనులకు వెళ్తుంటారు. సోమవారం ఉదయం పనికి వెళ్లి తిరిగి ఇంటికి చేరలేదు. కుటుంబ సభ్యులు స్థానికంగా పలు ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు.

ఏయూ వృక్షశాస్త్ర విభాగానికి నూతన ప్రాజెక్టు



విభాగాధిపతులను అభినందిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

వెంకోజీపాలెం, ఏప్రిల్ 2 : ఏయూ వృక్షశాస్త్ర విభాగం బొటానికల్ గార్డెన్‌కు భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ శాఖకు చెందిన బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా నుంచి నూతన ప్రాజెక్టు మంజూరైంది. ఈ ప్రాజెక్టులో భాగంగా అంతరించిపోతున్న స్థానిక వృక్షజాతులను సేకరించి ఏయూ వృక్ష శాస్త్ర విభాగం నర్సరీల ద్వారా సంరక్షిస్తారు. కాగా నూతన ప్రాజెక్టు సాధించడం పట్ల వీసీ ప్రసాదరెడ్డి విభాగాచార్యులను అభినందించారు.పర్యావరణంతో ముడిపడి ఉన్న అంశంపై పనిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సందర్శకులకు, విద్యార్థులకు, పరిశోధనలకు జ్ఞాన కేంద్రంగా ఇది నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్లు ఆచార్య ఎస్‌బీ పడాల్, బి. సుజాత, పీకే రత్నకుమార్, విభాగాధిపతి డి. సంధ్యా దీపిక, బి. సంధ్యశ్రీ, బలరామస్వామి యాదవ్, హెర్బేరియం-మ్యూజియం క్యూరేటర్ డాక్టర్ ప్రకాశరావు పాల్గొన్నారు.

జవాను కుటుంబానికి ఆర్థిక సాయం

సాగర్‌నగర్, ఏప్రిల్ 2 : భారత సైనిక దళంలో పని చేస్తూ ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన మాజీ సైనికుడు పి. శ్రీనివాస్ కుటుంబానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మాజీ ప్రొఫెసర్ డి. ప్రసాదరావు మంగళవారం రుషికొండలో ఆర్థిక సాయం అందించారు.శ్రీనివాస్ మద్రాస్ రెజిమెంట్-16 ట్రావెన్‌కోర్ విభాగంలో భారత సైన్యానికి సేవలందించారు. గువహటి సరిహద్దులో విధులు నిర్వహిస్తుండగా గత ఏడాది జూలై 29న ఉగ్రదాడులు జరిపిన దాడిలో వీరమరణం పొందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ప్రసాదరావు అతని కుటుంబానికి రూ. 50 వేల అందజేశారు.

'విశాఖ ఎంపీ టికెట్ బీజేపీకి ఇవ్వాలి'

పెదవాల్తేరు, ఏప్రిల్ 2 : విశాఖ ఎంపీ స్థానాన్ని బీజేపీకి కేటాయించాలని ఆ పార్టీ గాజువాక సమన్వయ కర్త కరణం రెడ్డి నరసింహారావు కోరారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో బీజేపీ బలోపేతం కావాలంటే విశాఖ ఎంపీ నుంచి పోటీ చేయాల్సి వుందన్నారు. గతంలో మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు గెలిచిన చరిత్ర ఉందని, నాయకులు, కార్యకర్తల ఆవేదన అర్థం చేసుకుని అధిష్ఠానం పునరాలోచన చేయాలని కోరారు. అనంతరం బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గజపతిరావు,మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత, చొక్కకుల రాంబాబు,యువ మోర్చా అధికార ప్రతినిధి కొండా ప్రసాద్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు దోని నాగరాజు, తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్

● **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, మెలోడీ, శరత్, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని, లక్ష్మీకాంత్ (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)

● **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శారద, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్, మోహిని (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి)

● **ఆడుజీవితం :** శ్రీలీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)

● **ఓం భీం బుష్ :** సంగం, కామేశ్వరి, రమాదేవి, నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), తాతా (తగరపువలస)

● **ప్రేమలు :** శ్రీకన్య, దుర్గ (మధురవాడ), లక్ష్మీకాంత్ (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 18, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 20, పచ్చిమిర్చి 42, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 22, క్యాబేజ్ 22, క్యారేట్ 26, దొండకాయలు 20, బంగాళా దుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 28, అల్లం (పాతది) 155, బరబటి 26, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 95, గోరుచిక్కుడు 28, దోస కాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 165, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 54, ఆగాకర 52, పొటల్స్ 46, కీరదోస 24, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 30 , కంద 60, దేముడు చిక్కుడు 64, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 55, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	113
ఫారం ధర	--	133
విత్ స్కిన్	--	236
స్కిన్‌లెస్	--	246

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..

ఎవరికీ పట్టని తుమురుగెడ్డ

- ఎన్నికల హామీగా మిగిలిన రిజర్వాయర్
- ప్రతిసారీ ఇదే అంశంపై నేతల ప్రచారం
- అభివృద్ధికి చర్యలు తీసుకోని నాయకులు



నీటితో నిండుగా ఉన్న తుమురుగెడ్డ రిజర్వాయర్

మధురవాడ, ఏప్రిల్ 2 : పీఎం పాలెంలోని రత్నగిరి హౌసింగ్ బోర్డు కాలనీకి సమీపంలో ఉన్న తుమురుగెడ్డ జలాశయం ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి నాయకులు జలాశయం ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నా.. అవన్నీ మాటలకే పరిమితమవుతున్నాయి. ఈ రిజర్వాయర్‌ను 50 ఏళ్ల కిందట ఇరిగేషన్ శాఖ వ్యవసాయానికి నీరు అందించడానికి నిర్మించింది. కాలక్రమంలో మధురవాడ పరిసర భూములన్నీ లేఅవుట్లుగా మారిపోవడంతో రిజర్వాయరు నిర్లక్ష్యానికి గురైంది. 20 ఏళ్లగా ఏ ఎన్నికలు వచ్చినా రిజర్వాయర్‌ను ఆధునికీకరిస్తామని నాయకులు హామీ ఇస్తున్నారు తప్ప ఎలాంటి పనులు చేయడం లేదు. ఎన్నికల్లో నిలబడే వ్యక్తులు మాత్రం జలాశయాన్ని ఒక తురుపుముక్కగా వినియోగించుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. రెండు కొండల మధ్య సహజసిద్ధంగా ఏర్పాటైన ఈ రిజర్వాయరులో ఏడాది పొడవునా నీరు ఉంటుంది. ఎగువ ప్రాంతం నుంచి నీరు వస్తుండడంతో ఎప్పుడూ జలకళ ఉట్టిపడుతుంది. ప్రస్తుతం జలాశయం కిందన రాతి రివిటింగ్ పాడైపోవడంతో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదు.

అలాగే జలాశయం తూములు కూడా మూసుకుపోయాయి. ఈ రిజర్వాయర్‌ను ఆధునికీకరిస్తే పీఎం పాలెం, పోతినమల్లయ్య పాలెం, రత్నగిరి కాలనీ, బక్కన్నపాలెం తదితర ప్రాంతాల ప్రజలకు తాగునీరు సమృద్ధిగా అందుతుంది. పాలకులు, అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పర్యాటక రంగానికి చేయూత



తుమురుగెడ్డ రిజర్వాయరును అభివృద్ధి చేస్తే సమీపంలో ఉన్న శంభువానిపాలెం గిరిజన గ్రామం కూడా వృద్ధి చెందుతుంది. 20 ఏళ్లగా ప్రాజెక్టు ఆధునికీకరణపై స్థానికులు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికైనా జలాశయాన్ని అభివృద్ధి చేస్తే 20 వేల మంది ప్రజలకు పుష్కలంగా తాగునీరు లభిస్తుంది.

దాసరి శ్రీనివాస్, పీఎం పాలెం రత్నగిరి కాలనీ

నాలుగు వార్డులకు తాగునీరు



ఈ రిజర్వాయరుకు 1974లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు శంకుస్థాపన చేశారు. పెందుర్తి ఎమ్మెల్యే పోతిన సన్యాసిరావు కృషి మేరకు ఈ ప్రాజెక్టు మంజూరైంది. రిజర్వాయరును అభివృద్ధి చేస్తే 5, 6, 7, 8 వార్డుల ప్రజలకు పుష్కలంగా తాగునీరు అందడమే కాకుండా భూగర్భ జల మట్టం కూడా పెరుగుతుంది.

మరుపిళ్ళ పైడిరాజు, మధురవాడ



రెండో వార్డు నాయకులతో సమావేశమైన గంటా శ్రీనివాసరావు

పార్టీ శ్రేణులతో గంటా సమీక్ష

భీమునిపట్నం, ఏప్రిల్ 2 : బీచ్‌రోడ్‌లోని తన క్యాంపు కార్యాలయంలో టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులతో మంగళవారం సమీక్షించారు. 1 నుంచి 8వ వార్డు వరకు వార్డుల వారీగా నాయకులను పిలిపించి, చర్చించారు. వార్డుల వారీగా రూట్ మ్యాప్‌లు, ప్రచార శైలిపై సమీక్షించారు. ఆయా వార్డుల్లో ప్రత్యర్థి కంటే ప్రచారాన్ని ముందుంచడానికి నాయకులు,కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ సమాయత్తం చేశారు. దీంతో క్యాంపు కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలతో హడావిడిగా నెలకొంది.



సీతారామ్‌తో మంత్రి బొత్స సత్యనారాయణ, తదితరులు

కర్రి సీతారామ్‌కు మంత్రి బొత్స పరామర్శ

సింహాచలం, ఏప్రిల్ 2 : అడివివరంలో ఉంటున్న భీమిలి మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారామ్‌ను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. సీతారామ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈమేరకు బొత్స ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.ఆయనతో పాటు అడివివరం పీఏసీఎస్ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, 98వ వార్డు వైసీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, ఇన్‌చార్జి ఎర్ర వరంబాబు, సింహగిరి వర్తక సంఘం అధ్యక్షుడు ముగ్గు కిరణ్‌బాబు, కొండదిగువ వర్తక సంఘ అధ్యక్షుడు లంక సత్తిబాబు ఉన్నారు.

వైసీపీని మరోసారి గెలిపించండి : ముత్తంశెట్టి



సంగివలసలో ప్రచార సభలో మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస, ఏప్రిల్ 2 : సామాజిక పింఛన్ల పంపిణీలో జాప్యానికి టీడీపీ అధినేత చంద్రబాబే కారణమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం ఆయన సంగివలస, వలందపేట, నమ్మివానిపేట, ఎడదాసిరిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వలంటీర్లు ప్రతి నెలా ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేసేవారని, ప్రస్తుతం ఎన్నికలు కావడంతో వారు ఓటర్లను ప్రభా వి తం చేస్తారని టీడీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో పింఛన్ల పంపిణీలో జాప్యం జరిగి నట్టు తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా వైసీపీ పాలన సాగిస్తుంటే చంద్రబాబు ఓర్వలేక ప్రజలను ఇబ్బందులకు గురిచేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామునాయుడు, భాస్కరరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ బూత్‌లలో వెబ్ కాస్టింగ్

- మే 5 నుంచి ఓటర్ స్లిప్పులు పంపిణీ
- భీమిలి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాస్కర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో భాస్కర్‌రెడ్డి

భీమునిపట్నం, ఏప్రిల్ 2 : భీమిలి నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ బూత్‌లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్టు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్. భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన తన కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో వున్న మొత్తం బూత్‌లు 359లో యాభై శాతం కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. రాజకీయ నాయకులు ఇంకా ఎక్కడైనా సమస్య ఉన్నట్టు చెబితే అక్కడ కూడా పరిశీలించి వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. దీని వల్ల సంబంధిత కేంద్రంలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను ఉన్నతాధికారులు ఆన్‌లైన్‌లో పర్యవేక్షిస్తూ వుంటారన్నారు. అలాగే పోలింగ్‌లో చెల్లని ఓట్లు లేకుండా బీఎల్‌వోల ద్వారా ఓటు ఏవిధంగా వేయాలన్న విషయమై అవగాహన కల్పిస్తున్నామని, తొలుత ఎంపీ, తర్వాత ఎంఎల్‌ఏ ఓటు ఇస్తారని చెప్పారు. మే 5 నుంచి 10 వరకూ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తామన్నారు. అందుబాటులో లేని వారికి పోలింగ్ రోజున అందజేస్తామని చెప్పారు. పోలింగ్ సిబ్బంది ఏ ఒక్కరూ బూత్‌లో ఓటు వేసే బాక్స్ దగ్గరకు వెళ్లకూడదని, ఎవరైనా వెళ్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటరే ముందుగా తన కుటుంబ సభ్యుల్లో ఎవరిని తోడుగా తీసుకువస్తారో డిక్లరేషన్ అందిస్తే అనుమతి ఇస్తామన్నారు. పోలింగ్ సాయంత్రం ఏడు, ఏడున్నర గంటలకు ముగిసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 18 నుంచి నామినేషన్ల ఘట్టం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గంటా నూకరాజు, రాజు, జనసేన ప్రతినిధిగా వాసుపల్లి అనిల్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు కదిరి జగన్నాథం, పల్లా వెంకటరావు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు నిమ్మకాయల భాస్కర్, బీఎస్పీ నాయకుడు భాగం గోపాలరావు, భీమిలి మండల తహసీల్దార్ టి. గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన కోరాడ



భీమునిపట్నం, ఏప్రిల్ 2 : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును ఆ పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు హైదరాబాద్‌లో మంగళవారం కలిశారు. ఐదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన విధానాన్ని తెలియజేశారు. భీమిలి అభ్యర్థిని మార్పు చేసే విషయమై పునరాలోచించాలని కోరారు. దీనిపై స్పందించిన చంద్రబాబు నీ భవిష్యత్తుకు నాది గ్యారంటీ అని హామీ ఇచ్చినట్టు రాజబాబు చెప్పారు.

బీఎస్పీ ముఖ్య నాయకుల సమావేశం

భీమునిపట్నం, ఏప్రిల్ 2 : బహుజన సమాజ్ పార్టీ భీమిలి అసెంబ్లీ అభ్యర్థి భాగం గోపాలరావు విజయానికి ప్రజలు సహకరించాలని ఆ పార్టీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి పి. శివప్రసాద్ కోరారు. మంగళవారం అంబేద్కర్ కాలనీలో గోపాలరావు స్వగృహం వద్ద జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో దశాబ్దాలుగా దళిత, సామాజిక సమస్యలపై సుదీర్ఘ పోరాటం చేస్తున్న గోపాలరావుకు, తనకు మద్దతు ఇస్తే విశాఖ నియోజకవర్గాన్ని, భీమిలి అసెంబ్లీని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. భాగం గోపాలరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, తనను గెలిపిస్తే సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు.అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ద్రాక్షరపు సూరిబాబు, ఉపాధ్యక్షుడు టివి దుర్గారావు, బీఎస్పీ కో ఆర్డినేటర్ ఎస్. రమేష్, దళిత నాయకులు పారుపల్లి నరసింగరావు, మామిడి శివ, గందవరపు కృష్ణ, కొట్యాడ ఈశ్వర్‌కుమార్, గంధవరపు వెంకటరమణ, ఈశ్వరకుమార్, దామోదర్, సూరిబాబు పాల్గొన్నారు.

ఎనిమిది మద్యం సీసాలు పట్టివేత

పద్మనాభం, ఏప్రిల్ 2 : అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు పద్మనాభం పోలీసులు చెప్పారు. మండలంలోని మద్ది గ్రామం వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా రెడ్డిపల్లి నుంచి అనంతవరం వెళ్తున్న పి. వాసుదేవరావు వద్ద ఎనిమిది మద్యం బాటిళ్లు లభించాయి. ఈమేరకు అతనిపై ఏపీ ఎక్సైజ్ చట్టం ప్రకారం సీఐ శ్రీధర్ కేసు నమోదు చేశారు.



దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న నాయకులు

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణే లక్ష్యం : సీఐటీయూ నేతలు

సిరిపురం, ఏప్రిల్ 2 : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేస్తున్న మోదీ, బీజేపీకి సహకరిస్తున్న వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షా శిబిరం మంగళవారం నాటికి మూడేళ్లు పూర్తయిన నేపథ్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మంత్రి రాజశేఖర్, యూనియన్ నాయకుడు ఆదినారాయణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మూడేళ్ల కిందట స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేస్తామని చేసిన ప్రకటనను కార్మికులతో పాటు రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించారన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీ, దానికి సహకరిస్తున్న మిత్రపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, మన్మథరావు, రమణ, వామనమూర్తి, మణి, శంకరరావు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఉత్సవం చాటింపు

వెంకోజీపాలెం, ఏప్రిల్ 2 : జీవీఎంసీ 15వ వార్డు సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో వెంచేసి ఉన్న నూకాలమ్మ జాతర ఈనెల 7,8,9 తేదీల్లో జరగనుంది. ఈమేరకు మంగళవారం సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పాటు పసుపు, కుంకుమలతో మహిళలు చాటింపు చేపట్టారు. అడుగడుగునా అమ్మవారికి దూపం వేస్తూ ఆలయం నుంచి నరసింహానగర్‌లోని అమ్మవారి పుట్ట మన్ను వరకు ఊరేగించారు. అక్కడ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని కొలువుదీర్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బుగత సత్యనారాయణ, కర్రి గౌరీ, నరేంద్ర, ఆలయ అర్చకులు డి. వెంకటశర్మ, తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'తో అన్ని వర్గాలకు మేలు

- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



వెలగపూడికి పూలమాల వేస్తున్న అభిమాని

ఆరిలోవ, ఏప్రిల్ 2 : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. మంగళవారం ఆయన పదో వార్డులో కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాట్లాడారు. ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, శ్రీభరత్‌ని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పదో వార్డు టీడీపీ అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి కేతా సత్యన్నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి మద్ది రాజేష్, సీహెచ్ శ్రీనివాసరావు, బలగ సుధాకర్, కుందూరు కొండమ్మ, జనసేననాయకులు బండి రాజేష్, అన్నం తిరుపతిరావు,బీజేపీ నాయకులు కేవీ రమణ, అప్పన్న, సన్యాసిరావు, బర్ల చిన్న, కర్రి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

భీమిలిలో 3769 మంది దివ్యాంగ ఓటర్లు

మధురవాడ, ఏప్రిల్ 2 : ఎన్నికల కమిషన్ ఈసారి ఎన్నికల్లో వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుండే ఓటు వేసే అవకాశం కల్పించింది. ఈ రెండు కేటగిరీలకు సంబంధించి భీమిలి నియోజకవర్గంలో 5,575 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 3769 మంది దివ్యాంగులు కాగా 1806 మంది వయోవృద్ధులు. 40 శాతం దాటి అంగవైకల్యం ఉన్న వారికి, 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఎన్నికల కమిషన్ ఈ సౌకర్యం కల్పించింది. వీరు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండా సంచార ఎన్నికల కేంద్రం ద్వారా వారి ఇంటి వద్దకే వాహనం తీసుకువెళ్తారు. వచ్చే నెల 13న పోలింగ్ జరగనుండగా దానికి నాలుగైదు రోజుల ముందే దివ్యాంగులు, వయో వృద్ధుల ఇళ్లకు సంచార వాహనంలో సిబ్బంది వెళ్లి వారు ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. ఈ ఓటర్లకు అధికారులు ముందుగానే సమాచారం అందిస్తారు. సంచార వాహనం ఇళ్ల వద్దకు ఏ రోజు, ఎన్ని గంటలకు వస్తుందన్న వివరాలను షెడ్యూల్ చేసి ఓటర్లకు తెలియజేస్తారు.

ఎంవీపీ కాలనీలో టీడీపీ నాయకుల ప్రచారం

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 2 : ఎంవీపీ కాలనీలోని పలు ప్రాంతాల్లో టీడీపీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడె పట్టాభిరాం మాట్లాడుతూ ఎమ్మెల్యేగా వెలగపూడి రామకృష్ణబాబును, ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. అలాగే టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరెడ్డి పోతనరెడ్డి, సత్తిబాబు, జీవిత, లక్ష్మీ, శివ, నరేంద్ర, వాసు పాల్గొన్నారు.

బడులు రెండు పూటలా తెరిస్తే గుర్తింపు రద్దు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 2 : వేసవి దృష్ట్యా ప్రభుత్వం ఒంటి పూట బడులు మాత్రమే నిర్వహించాలని ఆదేశించిందని,దీన్ని ఉల్లంఘిస్తే పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం హెచ్చరించారు. మంగళవారం ఆయన ఎంవీపీ కాలనీలో విలేకరులతో మాట్లాడారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలు రెండు పూటలా బడులు నిర్వహిస్తున్నట్టు ఫిర్యాదులు అందాయని, తక్షణమే ఒంటి పూట బడులు నిర్వహించేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామన్నారు. ఈమేరకు జిల్లా కలెక్టర్లు, డీఈఓలకు కమిషన్ ఛైర్మన్ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.

ఆటిజంపై అవగాహన అవసరం



మానసిక వికలాంగులతో కేజీహెచ్ వైద్యులు తాతం నాయుడు, త్రిప్తి

భీమునిపట్నం, ఏప్రిల్ 2 : మానసిక ఎదుగుదల లోపంతో ఉన్న పిల్లలకు సంక్రమించే వ్యాధుల్లో ఆటిజం ఒకటని ఎంఈఓ జయప్రద అన్నారు. మంగళవారం భవిత కేంద్రంలో జాతీయ ఆటిజం అవగాహన మాసోత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆటిజం బాల్యం దశలో ప్రారంభమై పిల్లల ఎదుగుదలతో నాడీ సంబంధిత సమస్యగా మారుతుందన్నారు. ఈ వ్యాధి జన్యుపరమైన కారణాలతో తలెత్తుతుందని చెప్పారు. భవిత కేంద్రం ఐఈఆర్‌టీ టీచర్ కెజియా మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా శిశువులకు ఆరు నెలలు వరకూ తల్లిపాలు మాత్రమే అందించాలన్నారు. దీని వల్ల వ్యాధినిరోధక శక్తి పెరిగి మానసిక, శారీరక ఎదుగుదలకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భవిత ఐఈఆర్ టీచర్ పి. పార్వతి, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకుడు కాసరపు ఎల్లాజి, తదితరులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగుల పాఠశాలలో...

పెదవాల్తేరు : పెదవాల్తేరులోని హిడేన్ స్ప్రౌట్స్ మానసిక పాఠశాలలోనూ ఆటిజంపై అవగాహన కల్పిం చారు. ఈసందర్భంగా కేజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తాతంనాయుడు, డాక్టర్ వైవీ త్రిప్తి మాట్లాడుతూ ఆటిజం లక్షణాలు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు కండిపిల్లి శ్రీనివాసరావు, ఎస్. గాయత్రి, పి. రిహారిక పాల్గొన్నారు.

ఘనంగా బాలల పుస్తక దినోత్సవం

తగరపువలస, ఏప్రిల్ 2 : బంగ్లామెట్ట జీవీఎంసీ పాఠశాలలో బాలల పుస్తక దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఆర్. అప్పలరాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పిల్లలకు పుస్తకాల పట్ల ప్రేమను పెంచేందుకు ఏటా ఏప్రిల్ 2న డానిష్ రచయిత హాన్స్ క్రిస్టియన్ అండర్సన్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. రమేష్, బి. మల్లిక, పి. నాగమణి, తదితరులు పాల్గొన్నారు..

అప్పన్నను దర్శించుకున్న క్రికెట్ కోచ్ భరత్ అరుణ్



సింహాచలం, ఏప్రిల్ 2 : వరాహలక్ష్మీనృసింహ స్వామిని ఐపీఎల్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ (కెకెఆర్) బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆహ్వానం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకున్న ఆయన అంతరాలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపించారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

ఆర్‌పీలపై చర్యలు తీసుకోవాలని వినతి

భీమునిపట్నం, ఏప్రిల్ 2 : వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచార సభల విజయవంతానికి తోడ్పడుతున్న డ్వాక్రా సంఘాల ఆర్‌పీలపై చర్యలు తీసుకోవాలని భీమిలి టీడీపీ మండల అధ్యక్షుడు దంతులూరి అప్పల నరసింహరాజు కోరారు. మంగళవారం ఆయన ఈ విషయమై ఆర్డీవో భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఆదివారం అమనాం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లగా ఒక ఆర్‌పీ మహిళా సంఘ సభ్యులకు ఆడియో మెసేజ్ ద్వారా ప్రచారానికి రమ్మని కోరారని తెలిపారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్‌డీఓ చెప్పారు. కాగా పింఛన్లను అధికారులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అప్పలనరసింహరాజు కోరారు. ఈమేరకు ఆయన ఎంపీడీఓ డా. జానకికి వినతిపత్రం అందించారు.

నేడు భీమిలి మండల సమావేశం

భీమునిపట్నం, ఏప్రిల్ 2 : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరగనున్నట్టు ఎంపీడీవో వి. జానకి తెలిపారు. ఎంపీపీ వాసురాజు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు. ఈమేరకు ప్రకటన విడుదల చేశారు.